www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 25 మే 2025
సంపుటి :06 సంచిక : 354 , పేజీలు : 12 వెల:రూ.5/-



## మెట్రో మలిదశకు అనుమతులు ఇవ్వండి

- ఆర్ఆర్ఆర్ కు ఆర్థిక అనుమతులు మంజూరు చేయండి
- ప్రధానిని ప్రత్యేకంగా కోరిన సిఎం రేవంత్ రెడ్డి




## కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ
- సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు




## వికసిత భారత్ లక్ష్య సాధనలో
# మాది కీలక భూమిక

- అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక
- ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు
- అందుకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం

**న్యూఢిల్లీ,మే24( వెలుతురు):** వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్




విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత

## జూన్ 2 నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

- ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు
- తొమ్మిది ఎస్ .ఆర్. వోల్లో అదనపు సిబ్బంది
- నిషేధిత భూముల వివరాలకు ప్రత్యేక పోర్టల్
- వీలైనంత త్వరలో గ్రామపరిపాలనాధికారుల సేవలు
- నేడు రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మే 24:** స్టాంప్స్ , రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

ఆస్తుల క్రయ విక్రయదారులకు పారదర్శకంగా అవినీతి రహితంగా సమయం ఆదా అయ్యేలా మెరుగైన సేవలు





## ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ
# గురుకుల విద్యార్థులు

- శిక్షణ పూర్తి చేసుకున్న బేస్ క్యాంప్ కి వెళ్ళే విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సత్కారం
- బేస్ క్యాంప్ కి వెళ్ళే విద్యార్థులకు భువనగిరిలోని రాక్ క్లైమ్బింగ్ స్కూల్ లో 2 రోజుల పాటు 200 మంది విద్యార్థులకు శిక్షణ..
- శిక్షణ లో ప్రతిభ, శక్తి సామర్థ్యాలు కనబరిచిన వారి నుండి 20 మందిని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ క ఎంపిక






## ప్రతి జిల్లాలో
# ఫోరెన్సిక్ యూనిట్ ఏర్పాటు

- ఇకపై ఫోరెన్సిక్ కేంద్రాల్లో AI, మెషిన్ లెర్నింగ్, ఆటోమేటెడ్ సిస్టమ్ సేవల అమలు
- భారత క్రిమినల్ న్యాయ వ్యవస్థలో మనం నవయుగంలో అడుగుపెట్టాం
- ఈ కొత్త చట్టాలు పకడ్బందీగా అమలు కావాలంటే సైంటిఫిక్ ఎవిడెన్స్ ను తప్పనిసరి
- రూ. 2254.43 కోట్ల వ్యయంతో జాతీయ న్యాయ వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకం
- చండీఘర్‌లోని ఆలిండియా సీఎఫ్ఎస్ఎల్, ఎస్ఎఫ్ఎల్ డైరెక్టర్ల సమావేశం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

**చండీఘర్ వెలుతురు మే 24:** ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి జిల్లాలోనూ తప్పనిసరిగా ఫోరెన్సిక్ యూనిట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. దీంతోపాటు అధునాతన పరికరాలతో ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీలను విస్తరిస్తామని చెప్పారు. 'నూతన నేర చట్టాల నేపథ్యంలో 'ఫోరెన్సిక్ సైన్స్ సేవల బలోపేతం' అంశంపై చండీఘర్ లోని ఫోరెన్సిక్ సెంట్రల్ సైన్స్ లాబోరేటరీ



కార్యాలయంలో గత రెండ్రోజులుగా ఆలిండియా సీఎఫ్ఎస్ఎల్, ఎస్ఎఫ్ఎల్ డైరెక్టర్ల సమావేశం కొనసాగింది. అందులో భాగంగా శనివారం రోజున సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో కేంద్ర మంత్రి బండి

## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు

- మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు
- ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట,మే24( వెలుతురు):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా ఆరోపించారు. నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ



## మా పార్టీలో
# అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది



- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు
- కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్

**హైదరాబాద్,మే24( వెలుతురు):** పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం



## ఎవరా దయ్యాలు..
# ఏమిటా రహస్యం

### బిఆర్ఎస్‌లో ఏం జరుగుతోందన్న చర్చ
### పార్టీలో సంచలనంగా మారిన కవిత వ్యాఖ్యలు

**హైదరాబాద్,మే24( వెలుతురు):** కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ కొన్ని దయ్యాలు ఉన్నాయి. వాళ్ల వల్ల చాలా నష్టం జరుగుతోందని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బిఆర్ఎస్ రాజకీయాల్లో సంచలనంగా మారాయి. కవిత తాను లేఖ రాసానని ఒప్పుకున్నారు. ఈ లేఖ బిఆర్ఎస్ అంతర్గత రాజకీయాలకే సంబంధించింది తప్ప మరోటి కాదు. తెలంగాణ రాజకీయాలతో దీనికి ఎలాంటి సంబంధంలేదు. బిఆర్ఎస్‌లో జరుగుతున్న నిరంకుశ విధానాలను ఎండగట్టే లక్ష్యంతో కవిత ఈ లేఖ రాసారని అర్థం అవుతోంది. ఇక దయ్యాలు అంటే ఎవరన్న చర్చ అప్పుడే మొదలయ్యింది. కుట్రలు చేస్తున్న ఆ దయ్యాలే.. తన తండ్రికి తాను రాసిన లేఖను లీక్ చేశాయని.. పార్టీలో తనపై అంతర్గతంగా కుట్రలు జరుగుతున్నాయని కవితఆరోపించారు. నిజంగానే కవిత అంటే పడని వారు ఎవరు. పార్టీని గుప్పిట పెట్టుకుని నడిపిస్తున్నది ఆమె సొంత అన్ననే. ఆమనే పెత్తనం చలాయిస్తున్నారు. తరవాత హరీష్ రావు ఉన్నారు. ఆ

## 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు

- వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్ర సాధించే లక్ష్యం
- అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి
- 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు
- డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్,ఎఐ టెక్నాలజీలను వినియోగం
- నీతి ఆయోగ్ సమావేశంలో ప్రజెంటేషన్‌తో వివరించిన సిఎం చంద్రబాబు



## ఏడాది కావస్తున్న
# సిఎంను కలవరా?

- గత ప్రభుత్వం ఛీత్కారాలను అప్పడే మరిచారా
- సినీ పరిశ్రమ తీరుపై డిప్యూటి సిఎం పవన్ ప్రశ్నలు

**అమరావతి,మే24(వెలుతురు):** తెలుగు చిత్ర పరిశ్రమపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం సంచలన ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా.. తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారా అని పవన్ పేషీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఛీత్కరించిన తీరును గుర్తు చేసింది. ఇకపై



(మొదటి పేజీ తరువాయి..)

## మెట్రో మలిదశకు అనుమతులు ఇవ్వండి

**న్యూఢిల్లీ,మే24( వెలుతురు):**

నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని నరేంద్రమోదీతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. హైదరాబాద్ మెట్రోకు త్వరగా అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. మెట్రోకు త్వరగా అనుమతి ఇచ్చేలా పట్టణాభివృద్ధిశాఖను ఆదేశించాలని కోరారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగానికి, దక్షిణ భాగానికి ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణకు 50శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సమీపంలో డ్రై పోర్ట్ ఏర్పాటు- చేస్తామని, ఈ డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానానికి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ ఏర్పాటు- చేయాలని ప్రధానిని కోరారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు

సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపేలా ఉన్నాయి. బెరాజీలు కూలిపోయే పరిస్థితి వస్తే ప్రభుత్వంగా విచారణ జరపాల్సిన బాధ్యత మాపై ఉంటుందని మంత్రి అన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘోష్ కమిషన్‌కు నోటీ-సులు అందిన తర్వాత బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలు ఖండిస్తున్నారని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇంజనీర్లు ప్రాజెక్టు లోపాలను గుర్తించి, నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు- చేసిన కమిషన్‌ను బద్నాం చేయడం బాధాకరమన్నారు. నిర్మాణం మొదలైన నెల రోజుల్లోనే ఇంజనీర్లు లోపాలను గుర్తించారు. కానీ, కమిషన్ల కోసం నాలుగేళ్ళ నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి విమర్శలు గుప్పించారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రైతులకు మేలు జరిగేది అన్నారు. కాళేశ్వరం నిర్మాణం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత సాగునీటి ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాల్సిన కాళేశ్వరం తప్పుదోవ పట్టడం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలన్నీ చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నది ఒకటే గత పాలనలో జరిగిన అవకతవకలు వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా రంగంలోకి దిగినట్టు ఉంది. ఇక ప్రజలు కూడా ఈ విచారణల్లో నిగ్గు తేలే నిజాల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు.

## మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు- వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఎవరైనా సూచనలు చేయాలనుకుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమొక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షునిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటుం-ది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు- స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందంగా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ ఢిల్లీ వెళ్లి వీకెల్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, ఢిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేదే మా టార్గెట్అన్నారు.

## 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు

**న్యూఢిల్లీ,మే24( వెలుతురు):**

ఏపిని అభివృద్ధి పథంలో ముందు నిలిపేలా...2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు ఏపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్ ద్వారా వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై నివేదిక ఇచ్చారు. పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ.. ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఏపీ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను తన ప్రజంటేషన్‌లో ప్రస్తావించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజంటేషన్‌లో చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దనున్నట్లు సీఎం వెల్లడించారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్,ఎఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం కొనసాగుతోంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరైన చంద్రబాబు, సీఎంతో ప్రధాని మాట్లాడారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివేదిక ఇచ్చారు.దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే వివిధ అంశాలను తన ప్రజెంటేషన్‌లో చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజెంటేషన్‌లో ఏపీ సీఎం ప్రస్తావించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ఏపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు చంద్రబాబు వివరించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు- ప్రజెంటేషన్‌లో వివరించారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజెంటేషన్‌లో తెలిపారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఒప్పందం.. కర్నూలులో డ్రోన్ సిటీ- ప్లాన్లను ప్రజెంటేషన్‌లో ప్రత్యేకంగా వివరించారు. స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు చేసినట్టు ప్రజెంటేషన్‌లో సీఎం వివరించారు. మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచినట్టు- సీఎం వెల్లడించారు. ప్రతి జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు, రాష్ట్ర పురోగతిని కొలిచేందుకు 523 కీలక సూచికలు సిద్ధం చేశామన్నారు. ప్రతి కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రభుత్వ విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్క్‌కు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. 2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. పీ4 మోడల్ ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం చేస్తున్నామని.. అర్బన్ రూరల్ సినర్జీ మోడల్ లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తన ప్రజెంటేషన్‌లో సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. సీఎం ప్రజెంటేషన్‌లో వివిధ అంశాలను వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని ప్రధాని సూచించారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు వెల్లువెత్తాయి.

# కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

**న్యూఢిల్లీ,మే24( వెలుతురు):**

కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్ కి సంబంధించి కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ- తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ-వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు- అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు- పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ఈ సమావేశంలో, ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో మాది కీలక భూమిక

సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు- చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు- సీఎం ప్రకటించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు- రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ-, పోలీస్ స్కూల్, ఇంటిగ్రే-టె-డ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో తెలంగాణ నెంబర్-1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం. వారిని అప్పుల ఊబి నుండి బయటకు తేవడం, తిరిగి ఆ ఊబిలోకి జారిపోకుండా నిలబెట్టాలన్న లక్ష్యాలతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశాం. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా సాయం చేస్తున్నాం. బియ్యానికి మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాం. రైతుకు చేదోడుగా ఉండే వ్యవసాయ కూలీకి రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం. ఈ రోజు వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఈ నేపథ్యంలో రైతుల కోసం చేసే వ్యయాన్ని సంక్షేమ కోణంలో కాక... ఆహార సంపద సృష్టికి పెడుతున్న పెట్టుబడిగా చూడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 2047 నాటికి ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా విషయంలో అంతర్జాతీయ నగరాల సరసన తెలంగాణను నిలబెట్టే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ ఎంచుకున్నట్లు చెప్పారు.ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా.. ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్ లలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యుఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రములు ఏర్పాటు- చేస్తామన్నారు. సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయి. రేడియల్ రోడ్ల నిర్మాణం తెలంగాణ ప్రతిపాదిత డ్రై పోర్ట్ నుండి మచిలీపట్నం పోర్టుకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం తెలంగాణ అభివృద్ధిలో కీలకమవుతాయన్నారు. గుడ్ గవర్నెన్స్ తో అత్యున్నత ప్రమాణాలతో పౌర సేవలను అందిస్తామని , ఇందులో భాగంగా ఇ÷ఖఒరఉ కక్షూ యాప్ ద్వారా నిర్మాణ రంగానికి వేగం పెంచినట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను డేటా సెంటర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. విద్య, వైద్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## ప్రతి జిల్లాలో ఫోరెన్సిక్ యూనిట్ ఏర్పాటు

సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఫోరెన్సిక్ సైన్స్ చీఫ్ సైంటిస్ట్ ఎస్ కే జైన్, సుఖ్మిందర్ కౌర్, ఎ.కె.శర్మ, ఐపీఎస్ కన్వర్ దీప్ కౌర్ తదితరులు హాజరైన ఈ సమావేశంలో కేంద్ర మంత్రి చేసిన ప్రసగంలోని ముఖ్యాంశాలు...

కొత్త క్రిమినల్ చట్టాల అమలులో భాగంగా న్యాయ ప్రక్రియను మరింత శాస్త్రీయంగా, పారదర్శకంగా, విశ్వసనీయంగా మార్చాలంటే ఫోరెన్సిక్ సేవలను మరింత బలోపేతం చేయడంతోపాటు సేవలను ఆధునికీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. మీకు తెలుసు... భారత క్రిమినల్ న్యాయ వ్యవస్థలో మనం ఒక కొత్త యుగంలోకి అడుగుపెడుతున్న దశలో ఉన్నాం. భారత న్యాయ సంహిత 2023, భారత నాగరిక్ సురక్షా సంహిత, మరియు భారత సాక్ష్య అధినియమ్ వంటి చట్టాలను అమలు చేయాలంటే సైంటిఫిక్ బేస్డ్ ఎంక్వైరీ అవసరం. నేరాల అభియోగ ప్రాముఖ్యత స్పష్టంగా పెరిగింది కూడా.

ఈ కొత్త చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలంటే నేర దర్యాప్తులో సైంటిఫిక్ ఎవిడెన్స్ ను ఫోరెన్సిక్ అధికారులు సేకరించడాన్ని తప్పనిసరిగా చేశాయి. ఇది కేవలం పాలనాపరమైన మార్పు మాత్రమే కాదు... వ్యవస్థీక్రుత మార్పు. ఈ మార్పుతో ఇప్పటి వరకు సహాయకంగా ఉన్న ఫోరెన్సిక్ శాస్త్రం ఇక నుండి న్యాయ ప్రక్రియలో సెంటర్ పాయింట్ (కేంద్ర బిందువు) కాబోతోంది.

అయితే, FCL కు సంబంధించి ఇప్పటికీ కొన్ని సవాళ్లు మన ముందు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో ఇప్పటికీ సరైన ఫోరెన్సిక్ మౌలిక సదుపాయాలు లేవు. శిక్షణ పొందిన ఫోరెన్సిక్ సైంటిస్టుల కొరత తీవ్రంగా ఉంది. రిపోర్టులు రడీ చేయడంలో చాలా ఆలస్యమైతుంది. పెండింగ్ కేసులవల్ల న్యాయ ప్రక్రియను బలహీనపరుస్తున్నాయి. అత్యాధునిక పరికరాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం చాలా లాబోరేటరీల్లో లేదు. కానీ, ప్రతి సవాలూ మనకు ఒక అవకాశమే. మరింత దృఢంగా పనిచేసేందుకు, ధైర్యంగా ముందడుగు వేసి సంస్కరణలు తీసుకురావడానికి ఇది మంచి అవకాశం. మనం ప్రస్తుతం ఈ దిశలోనే పని చేస్తున్నాం. ఈ సవాళ్లను ఎదుర్కొనడానికి నాలుగు అంశాలు కీలకమైనవిగా భావిస్తున్నాం.

అందులో భాగంగా ఫోరెన్సిక్ సేవలను సంస్థాగతంగా విస్తరించాల్సిన అవసరం ఉంది. ప్రతి రాష్ట్రంలో ఆధునిక పరికరాలతో కూడిన ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లను స్థాపించటం, నేరస్థుల వద్దే ఆధారాలను సేకరించేందుకు మొబైల్ యూనిట్లను ప్రోత్సహించడంపై ద్రుష్యా సారిస్తున్నాం. దీంతోపాటు ఫోరెన్సిక్ నిపుణుల నియామకాన్ని వేగవంతం చేస్తున్నాం. రాష్ట్రాల్లో ప్రత్యేక ఫోరెన్సిక్ కేడర్‌ను ఏర్పాటు చేసి కొత్త సాంకేతిక పరిజ్ఞానాల్లో సాధనకు శిక్షణను తప్పనిసరిగా చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

పెరుగుతున్న సాంకేతిక అవసరాలను ద్రుష్టిలో ఉంచుకుని AI, మెషిన్ లెర్నింగ్, ఆటోమేటెడ్ సిస్టమ్ సేవలను ఫోరెన్సిక్ ప్రక్రియల్లో ప్రవేశపెడుతున్నాం. రాష్ట్రాల మధ్య మరియు కేంద్రంతో సమన్వయం కోసం జాతీయ ఫోరెన్సిక్ సమాచార నెట్‌వర్క్ ను పటిష్టం చేస్తున్నాం. దీంతోపాటు SOPలను ప్రమాణీకరించటం, నాణ్యతా తనిఖీలు క్రమం తప్పకుండా చేయటం, కేంద్ర-రాష్ట్ర స్థాయిల మధ్య మెరుగైన సమన్వయం సాధించే అంశాలపై ద్రుష్టి సారించాం.

ఈ నేపథ్యంలో 2025 నాటికి ప్రతి జిల్లాలో ఒక ప్రభావవంతమైన ఫోరెన్సిక్ యూనిట్ ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. అట్లాగే రాష్ట్రాలకు ఆర్థిక, సాంకేతిక, శిక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. అంతిమంగా న్యాయ వ్యవస్థలో "ఫోరెన్సిక్-ఫస్ట్ అప్రోచ్" భాగం చేయడమే ప్రధాన లక్ష్యం.

గత ఆర్థిక సంవత్సరం నుండి రూ. 2254.43 కోట్లు వ్యయంతో జాతీయ న్యాయ వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకం (National Forensic Infrastructure Enhancement Scheme) అనే కేంద్ర రంగ పథకాన్ని అమలు చేస్తున్నాం. ఈ నిధులు హోంమంత్రిత్వ శాఖ బడ్జెట్ నుండి కేటాయించాం. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (NFSU) కొత్త క్యాంపస్‌ల స్థాపిస్తాం. కీలక ప్రాంతాల్లో సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ల (CFSLs) స్థాపిస్తాం. NFSU ఢిల్లీ క్యాంపస్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాం.

ఫోరెన్సిక్ పరిశోధన ఆధారంగా శాస్త్రీయంగా, సమయపాలనతో నడిచే సమర్థవంతమైన క్రిమినల్ న్యాయ వ్యవస్థను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. ఈ పథకం న్యాయ ప్రక్రియను మరింత సమర్థవంతంగా మార్చడానికి నాణ్యమైన, శిక్షణ పొందిన ఫోరెన్సిక్ నిపుణుల అవసరముంది. అట్లాగే సాంకేతిక పురోగతిని, మరియు మారుతున్న నేరాల స్వభావం, పద్ధతులను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరముంది. కొత్త క్రిమినల్ చట్టాలు అమల్లోకి రావడంతో, 7 సంవత్సరాల లేదా అంతకంటే ఎక్కువ శిక్ష ఉన్న నేరాల కోసం ఫోరెన్సిక్ దర్యాప్తు తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలో, ఫోరెన్సిక్ ప్రయోగశాలలపై పని భారము గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న ఫోరెన్సిక్ ప్రయోగశాలల్లో శిక్షణ పొందిన నిపుణుల కొరత కూడా పెద్ద సమస్యగా ఉంది. ఈ పెరుగుతున్న డిమాండ్‌ను అధిగమించేందుకు జాతీయ స్థాయి ఫోరెన్సిక్ మౌలిక సదుపాయాల్లో భారీగా పెట్టుబడులు పెట్టి విస్తరించాల్సిన అవసరం ఉంది. NFSU అనుబంధ క్యాంపసులు, కొత్త CFSL ల ద్వారా శిక్షణ పొందిన ఫోరెన్సిక్ మానవ వనరుల కొరతను తగ్గిస్తాయి. ప్రయోగశాలలపై కేసుల ఒత్తిడిని, పెండింగ్‌ను తగ్గిస్తాయి. మరియు భారత ప్రభుత్వ లక్ష్యమైన 90% పైగా శిక్షార్హత రేటు సాధించడంలో సహాయపడతాయి. ఈ NFIES పథకం ద్వారా, న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడం, నేరాల దర్యాప్తు శాస్త్రీయంగా సత్వరం జరగేలా చేయవచ్చు. ప్రతి నిబంధన అమలు చేయడం ద్వారా సంస్థను సాంకేతికంగా శక్తివంతం చేయడం సాధ్యమవుతుంది. చివరిగా, నేను కోరేదేమిటంటే... ఈ సమావేశాన్ని కేవలం చర్చలకే పరిమితం కాకూడదు. వాస్తవిక మార్పు ప్రారంభ వేదికగా మారాలి. మీ అనుభవాలు, సూచనలు, వినూత్న ఆలోచనలు... ఇవే మన విధాన రూపకల్పనకు, అమలుకు అసలైన ఆధారంగా నిలవాలి. మనందరం కలిసి న్యాయ వ్యవస్థకు ఒక శాస్త్రీయ, పారదర్శక, సాంకేతిక ఆధారిత బలమైన భవిష్యత్తుని నిర్మిద్దాం. శాస్త్రం మన మార్గదర్శకంగా, నిజం మన లక్ష్యంగా ఉండాలని కోరుతున్నా.

## ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని స్పష్టం చేసింది. కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది. ఏపీలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని.. ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే.. తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పా-టై ఏడాది కావస్తున్నా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటు-లను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఛీత్కరించి.. ఇక్కట్ల పాలు చేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరిచి పోయినట్లున్నాయి. రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు-, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులుపెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు.అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు.. అందరూ కలసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ గారు సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు అని కూడా చెప్పారు. అయినా ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకి అర్జీలు ఇస్తూ వచ్చారు. సినిమా రంగానికి పరిశ్రమ హోదా ఇచ్చేందుకు ఆలోచనలు చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలుగు సినిమాకి చెందిన కొందరు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను కూడా తగిన విధంగానే స్వీకరించాలని నిర్ణయించుకున్నారని పేర్కొంది.

## పెండింగ్ లో ఉన్న ఏయంవిఐ లకు నియామక పత్రాలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్





**హైదరాబాద్ వెలుతురు మే 24:**
పలు కోర్టు కేసుల్లో పెండింగ్ లో ఉండడంతో ఆలస్యం అవడంతో కోర్టు కేసులు క్లియర్ చేసుకొని మిగిలిన ఆరుగురు ఏయంవిఐ లకు నియామక పత్రాలు అందజేసి వారికి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు విధుల్లో సక్రమంగా నిజాయితీగా పని చేయాలని విధిగా శిక్షణ తీసుకొని, రవాణా శాఖ కు మంచి పేరు తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.. కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ , సిఎం సెక్రటరీ శ్రీనివాస్ రాజు , రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జేటీసీ చంద్రశేఖర్ పాల్గొన్నారు..

## గాంధీభవన్ లో ఘనంగా టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారి జన్మదిన వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..



**హైదరాబాద్ వెలుతురు మే 24:**
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యకర్త పని చేసిన మహేష్ కుమార్ గౌడ్ గారి జన్మదిన వేడుకలు గాంధీ భవన్ లో ఘనంగా జరిగాయి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు బలహీన వర్గాల నేత పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ కార్యకర్తలందరికీ క్షేత్ర స్థాయిలో సమన్వయపరుస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు పోతున్నారు.. వారికి జన్మదిన శుభాకాంక్షలు



టీపీసిసి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎస్. దుర్గయ్య గౌడ్, బాలగౌని బాలరాజు గౌడ్, అయిలి వెంకన్న గౌడ్, అంబాలా నారాయణ గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ వెలుతురు మే 24:**

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల విద్యార్థులు

**హైదరాబాద్ వెలుతురు మే 24:**
మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ లోని అడ్వెంచర్ క్యాంప్ కు మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు చెందిన 20 విద్యార్థిని విద్యార్థులు ఎంపికయ్యారు. వీరు ఈనెల 25 నుండి జూన్ 10 వరకు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్ద ట్రెక్కింగ్ చేయనున్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ సెలక్షన్స్ కోసం కోరుకుల పాఠశాల నుండి 100 మంది బాలికలు 100 మంది బాలురు లను ఎంపిక చేసి రెండు రోజుల పాటు భువనగిరి లోనీ రాక్ క్లైమ్బింగ్ శిక్షణ తీసుకున్నారు. అందులో నుండి 20 మందికి ఎంపిక చేశారు. వారికి సెక్రటేరియట్ లో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,గురుకుల సెక్రటరీ సైదులు మెడల్స్ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వీరు చిన్న వయసులోనే ఎవరెస్ట్ అధిరోహించిన మాలవత్ పూర్ణ, రాకేష్ ల ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారు.ఈ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ట్రెక్కింగ్ ద్వారా విద్యార్థులు మనుగడ పద్ధతులను ,ఈ ప్రాంత సంస్కృతిని నేర్చుకుంటారు. ఈ శిబిరం శారీరక,దృఢత్వం మానసిక స్థితిస్థాపత ప్రోత్సహిస్తుంది. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కి వెళ్ళే విద్యార్థిని విద్యార్థులకు మంత్రి మెడల్స్ ,శాలువాలతో పొన్నం సత్కరించారు. రేపు ఉదయం ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కివెళ్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విజయం సాధించాలంటే జాగ్రత్తలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాలకు ,తల్లిదండ్రులకు ,ప్రాంతానికి , రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. వచ్చిన అవకాశాన్ని ఉపయోగించి రికార్డు క్రియేట్ చేయాలని తెలిపారు. కలలు కనడం తప్పు కాదు భవిషత్ లో మంచి తెచ్చుకోవడానికి కష్టపడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ట్రెక్కింగ్ చేస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల సెక్రటరీ సైదులు , జాయింట్ సెక్రెటరీ తిరుపతి, శిక్షకులు మాలవత్ పూర్ణ, రాకేష్ లు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాల అభివృద్ధికి సహకరిద్దాం

- అటవీ సంరక్షణ, ఆదివాసీల అభివృద్ధి రెండూ ఆవశ్యమే
- చిన్నచిన్న అంశాలకు గిరిజనులను ఇబ్బంది పెట్టొద్దు
- అటవీ శాఖ అధికారులకు ఫారెస్టు మినిస్టర్ కొండా సురేఖ ఆదేశం
- మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అటవీ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం
- విడతలవారీగా పనులను పరిష్కరించాలని డీఎఫ్‌ఓలకు మంత్రి సురేఖ ఆదేశం
- ఆదిలాబాద్ జిల్లా ఉన్నతాధికారులకు మంత్రులు సురేఖ, సీతక్క దిశానిర్దేశం



**హైదరాబాద్ వెలుతురు మే 24:**
అటవీ ప్రాంతాల అభివృద్ధికి ఫారెస్టు డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు, డీఎఫ్ఓలు సహకరించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. అటవీ సంరక్షణ... గిరిజనుల అభివృద్ధి రెండూ అనివార్యమేనని అన్నారు. నిబంధనలను పాటిస్తూ... అటవీ ప్రాంత ప్రజలను



ఇబ్బంది పెట్టకుండా ఫారెస్టు అధికారులు చూడాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, మౌలిక సదుపాయాల కల్పన సంబంధిత పనులు, అటవీ శాఖ అనుమతులకు ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేందుకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం శనివారం తెలంగాణ సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు, ఎంఎల్‌ఏలు వెడ్మా బొజ్జు, కోవా లక్ష్మీ, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠల్, సీసీఎఫ్, డీఎఫ్ఓ, ఐటిడిఎ అధికారులు పాల్గొన్నారు.
ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను మంత్రులకు వివరించారు. మంత్రి సురేఖ స్పందిస్తూ... గిరిజనుల బతుకులు మారాలంటే ఆయా ప్రాంతాల అభివృద్ధి జరగాలని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, వెడ్మా బొజ్జూ, కోవా లక్ష్మీ, డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ... అంగన్వాడీలు, స్కూల్ భవనాలు, ఇండ్లు కట్టుకోవడానికి కూడా ఫారెస్టు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని చెప్పగా... ఆయా ప్రాంతాల్లోని డీఎఫ్ఓలకు ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు లోబడి ఉన్నవాటిని పరిష్కరించాలని... ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వన్యప్రాణి సంరక్షణ, అటవీ భూమి పరిరక్షణ అవసమేనని... కానీ, అటవీ ప్రాంత ప్రగతి కూడా అనివార్యమన్నారు. ఇక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... తమ ప్రాంతంలో రోడ్లకి పర్మిషన్ ఇవ్వడం లేదని దాంతో రాకపోకలు ఇబ్బంది అవుతున్నదని చెప్పారు. ఈ విషయంపై ఇచ్చిన ప్రతిపాదనలు, వర్క్ సాంక్షన్ వివరాలు తమ వెంటనే అందజేయాలని సంబంధిత డీఎఫ్ఓను మంత్రి సురేఖ ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో గిరిజనులు బోర్లు వేసుకుంటే ఎక్కడిక్కడ ఇబ్బందులు పెడుతున్నారని ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు మంత్రి సురేఖ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యేలు నివేదించిన పనుల మీద అధికారులు పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు మంత్రి కొండా సురేఖ. వాటిని మరొకసారి పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. స్టేజ్-1, స్టేజ్-2, స్టేజ్-3 వారీగా పనులను పూర్తి చేయాలని మంత్రి సురేఖ చెప్పారు. స్టేజ్-1లో(వెంటనే అయ్యే పనుల) గురించి రెండు, మూడు రోజుల్లో ఒక ప్రత్యేక నివేదిక అందజేయాలని ఆదేశించారు. అటవీ శాఖ కఠిన నిబంధనల వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో అటవీ సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సురేఖ దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకువచ్చారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపించాలనే ఉద్దేశంతో అటవీ శాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు భవనాల శాఖ, ఐటీడీఏ శాఖలతో శనివారం సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు మంత్రి చెప్పగా వారు తమ సమస్యలు వివరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను విస్తృతంగా చర్చించి, ఒక పరిష్కార మార్గాన్ని చూపించాలని అటవీ అధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. గిరిజనుల అభివృద్ధికి అటవీ శాఖ ఉన్నతాధికారులు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కనీసం సౌకర్యాలైన రోడ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు, అంగన్వాడీలు, తాగునీరు, కరెంటు లైన్లు ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. అటవీ చట్టాలపేరు మీద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. సరైన రోడ్లు లేకపోవడం వల్ల ఆపత్కాలంలో అంబులెన్సులు కూడా వెళ్లలేక పోతున్నాయని మంత్రి సురేఖ, సీతక్కలు ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల సరిహద్దుల్లో ఉండాల్సిన చెక్ పోస్టులు... గ్రామాల్లో ఏర్పాటుచేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారన్నారు. తాము పంపే రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను పెండింగులో పెట్టడం సరికాదని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను బట్టి అనుమతులు ఇవ్వకుండా కావాలనే తమ ఫైళ్లని అటవీ అధికారులు పెండింగ్లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో, అభివృద్ధి కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారుల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని అటవీ చట్టాలు చెబుతున్నాయని, 1980 కంటే ముందు ఉన్న పల్లెల్లో రహదారులుంటే... అవి పాడైతే అక్కడ మరమ్మతులు చేపట్టవచ్చని, అవసరమైన చోట కొత్త రహదారులు నిర్మించవచ్చని అటవీ చట్టాలు చెబుతున్నాయన్నారు. అయినా అటవీ అధికారులు ఎందుకు అభ్యంతరాలు చెబుతున్నారని అడగ్గా... ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలకు సవివరంగా సమాధానాలు తెలుపాలని మంత్రి అన్నారు. అటవీ శాఖ నిబంధనలు అడ్డుగా ఉంటే.. చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి అనుమతులు తెప్పించాలని సూచించారు. అటవీ మీద ఆధారపడ్డ ఆదివాసీ గిరిజనులు అటవీ ఉత్పత్తులు సేకరించవచ్చని అటవీ చట్టమే స్పష్టం చేస్తుందన్నారు. అయినా తునికాకు, ఇప్పపువ్వు, పండ్ల సేకరణకు వెళ్లిన ఆదివాసీలను... గిరిజనులను ఎందుకు ఇబ్బందులు పాలు చేస్తున్నారని అటవీ అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ ఉత్పత్తులు సేకరించడం గిరిజనులకు ఉన్న హక్కు అని... కేవలం వాటి కోసం అడవిలోకి వచ్చేవారిని ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. నిబంధనలకు లోబడే అధికారులు వ్యవహరించాలని చెప్పారు. అటవీ భూమిని పరిరక్షించాలని, అదే సమయంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలన్నారు. ఈ రెండింటినీ సమన్వయం చేసేలా అన్ని శాఖ అధికారులు వ్యవహరించాలన్నారు మంత్రి కొండా సురేఖ.

### మంత్రి సురేఖ, సీతక్కలకు ఆదిలాబాద్ ఎమ్మెల్యేల ప్రత్యేక ధన్యవాదాలు

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కలకు అటవీ ప్రాంత ఎమ్మెల్యేలు వెడ్మా బొజ్జు, కోవా లక్ష్మీ, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠల్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ అటవీ ప్రాంతాల్లోని సమస్యలు తెలుసుకునేందుకు అటవీ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, సీసీఎఫ్, డీఎఫ్ఓలతో మీటింగ్ ఏర్పాటు చేసి సమన్వయ పరిచినందుకు థ్యాంక్స్ చెప్పారు. తమ ప్రాంత సమస్యలపై మంత్రి సురేఖ, సీతక్కలు సానుకూలంగా స్పందిస్తున్నారని సమావేశంలో మాట్లాడారు. ఎక్కడ అటవీ శాఖ అధికారులతో తమకు సమన్వయ లోపం వచ్చినా మంత్రి సురేఖకి చెబితే తమకు సహకారం అందజేస్తున్నారని ఎమ్మెల్యేలు పునరుద్ఘాటించారు.

## జూన్ 2 నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

అందించేందుకు ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. రెండు విడతల్లో కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని, ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించిందని 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని ఈ రెండు విడతల్లో కలిపి దాదాపు 36 వేల రిజిస్ట్రేషన్‌లు జరిగాయని తెలిపారు. ఇప్పటికే అమలులో ఉన్న 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో మాదిరిగానే మిగిలిన 97 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు.ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సులభతరమవుతుందని ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఆస్తుల క్రయ విక్రయ దారులు స్లాట్ బుకింగ్ తర్వాత లాగిన్‌లో డిపార్ట్‌మెంట్ పోర్టల్ లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

స్లాట్ బుకింగ్ విధానంపై శనివారం నాడు మంత్రి గారు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.. రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రజలకు మెరుగైన సేవలు అందడమేగాక పారదర్శకత పెరుగుతుందని అన్నారు.

**అదనపు సిబ్బంది నియామకం**

స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారు.

ప్రత్యేక పోర్టల్ నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను ఏర్పాటు చేశామని నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లోహైదరాబాద్ లోని స్టాంప్స్ %ఆ% రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో ఆన్‌లైన్ లో తెలిసిపోయేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**

ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించడానికి ఆదివారం నాడు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో రాత పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ పరీక్షకు సంబంధించి దాదాపు ఐదు వేల మందికి పైగా హాజరవుతారని ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం విఆర్‌వో , విఆర్ఎ వ్యవస్థను రద్దుచేసి గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచడానికి గ్రామాలలో రెవెన్యూ సేవల పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని ఇందులో భాగంగానే గతంలో విఆర్‌వో , విఆర్ఎలుగా పనిచేసిన వారిలో ఆసక్తి గల వారు ఈ పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా వీరి సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

# ఎవరా దయ్యాలు..ఏమిటా రహస్యం

తరవాత ఒకరిద్దరు ఉన్నా..వారు పార్టీని ప్రభావితం చేసే స్థాయిలో లేరు. దయ్యాలంటే ఈ ఇద్దరేనా అన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్‌కు చెందిన కొందరు నాయకులు కూడా ఇదే కరెక్ట్ అని వ్యాఖ్యానిస్తున్నారు. అన్న కెటిఆర్‌తో కవికు పొసగడం లేదని అంటున్నారు. అమెరికా నుంచి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్న కవిత. ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు. తాను తన కుమారుడి గ్రాడ్యుయేషన్ వేడుకకు హాజరై తిరిగి వచ్చేసరికి.. లేఖ లీక్ అయ్యిందంటూ హంగామా జరుగుతోందని, ఆ లేఖ రెండు వారాల క్రితం కేసీఆర్‌కు తాను రాసిందేనని స్పష్టత ఇచ్చారు. గతంలో కూడా కేసీఆర్‌కు తన అభిప్రాయాలను ఇలా లేఖ ద్వారా చెప్పానని కూడా ఆమె పేర్కొన్నారు. ఆనటి లేఖ ఇప్పటి వరకు బహిర్గతంకాలేదు. ఇప్పుడే ఎందుకు బహిర్గతం అయ్యిందన్న వాదనా ఉంది. లేదా డవర్షన్ పాలిట్రిక్స్‌లో భాగామా అన్న చర్చ కూడా సాగుతోంది. ఇకపోతే వరంగల్ సభ తరువాత లేఖ ద్వారా తన అభిప్రాయాలను పార్టీ అధినేతకు వెల్లడించానని.. కేసీఆర్‌కు లేఖ రాయడంలో తనకు ఎలాంటి వ్యక్తిగతఎజెండా లేదని ఆమెస్పష్టం చేశారు. తండ్రితో చనువు ఉన్న కవిత వివరాలు నేరుగా చెప్పకుండా లేఖ రాయాల్సిన అసవర ఏముందన్నదే అసలు ప్రశ్న. ఇందులో ఏదో తిరకాసు లేకుంటే లేఖ రాయాల్సిన అవసరమేముంటుంది. పార్టీలో అన్ని స్థాయుల్లో ఉన్న వారూ అనుకునే విషయాలు, దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటున్న విషయాలను మాత్రమే తాను లేఖలో రాశానని చెప్పారు. నేను కేసీఆర్‌కు లేఖలు రాయడం కొత్తేమీ కాదు. ఆయనకు తరచుగా సమాచారం (ఇస్తాను. నేను లేఖ ద్వారా వ్యక్తపరిచిన అభిప్రాయాల్లో ప్రత్యేకత ఏమీ లేదని ఆమె తేల్చిచెప్పారు. కానీ, ఈసారి తాను రాసిన లేఖ బయటికి రావడం బాధాకరమన్నారు. తనకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ద్వేషంగానీ ప్రేమగానీ లేవని ఆమె పేర్కొన్నారు.

అయితే, తన తండ్రికి తాను అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే.. దాని వెనుక ఎవరున్నారనే విషయాన్ని పార్టీనాయకులు, తెలంగాణ ప్రజలు అందరూ ఆలోచించాలని.. దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని కవిత అభిప్రాయ పడ్డారు. నిజానికి ఇది అంతర్గ విషయమైనప్పుడు చర్చ ఎందుకో అర్థ కాదు. కేసీఆర్ కుమార్తైనైన నేను రాసిన లేఖే బయటికి వచ్చిందంటే.. ఇక సామాన్యుల సంగతేంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ వ్యవహారాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో తనపై అంతర్గత కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయన్న విషయాన్ని తాను ఇటీవలే బహిరంగంగానే చెప్పానని గుర్తుచేశారు. మొత్తంగా ఇప్పుడు దయ్యాలెవరో కవితకే తెలుసు. పార్టీకి సంబంధించిన ముఖ్యంగా కుటుంబానికి సంబంధించిన విషయాలను రచ్చ చేసి ఏ రకమైన రాజకీయ లబ్ది ఆశిస్తున్నారన్నది తెలియాలి.

## కాళేశ్వరం పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

**కాళేశ్వరం,మే24( వెలుతురు):**
సరస్వతి పుష్కరాలకు గడవువు దగ్గర పడడంతో పుణ్యస్నానాల కోసం జనం పోటెత్తారు. దీంతో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని మద్దుపల్లి- కాళేశ్వరం మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కాళేశ్వరానికి సమీపంలో 8 కి.మీ మేర వాహనాలు స్తంభించాయి. 4గంటలుగా ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాగునీరు సౌకర్యం లేక అవస్థలు పడ్డారు. ట్రాఫిక్‌లో స్తంభించడంతో కొంతమంది ప్రయాణికులు కాలినడకన పుష్కర ఘాట్లకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ట్రాఫక్‌ను కంట్రోల్ చేసారు. ఇరువైపులా వాహనాల రాకపోకలను క్రమబద్దీకరించారు. దీంతో మెల్లగా వాహనాలు ముందుకు సాగాయి. శని వారం కావడంతో భక్తుల రాక పెరిగింది. ఆదివారం కూడా ఇలాగే ఉంటుందని అంటున్నారు.

## సంపాదకీయం..

# దుబారా పథకాలను సమీక్షించాలి !

ఈ మధ్య తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ఆదాయం పెంచడమెలా అన్న దానిపై అధికారులతో వరుస సమీక్షలు చేశారు. ఆదాయాలు తెచ్చిపెట్టే శాఖల్లో అలసత్వం లేకుండా చూడాలని, అవసరమైతే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించాలని సూచించారు. ఉన్న ఆదాయాలను ఎకాఎకిన డబుల్ కావాలని కోరుకుంటున్నారు. ఎందుకంటే వీరు ఓటు బ్యాంక్ కోసం అమలు చేస్తున్న పథకాలకు నిధులు కావాలి. చేసిన అప్పులకు వడ్డీలు కట్టాలి. ప్రస్తుతం ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న టాస్క్ ఇదే..రోడ్లు వేయడం, ఆస్పత్రులు కట్టడం, విద్యారంగానికి కేటాయింపులు పెంచడం,ఉద్యోగ ఖాళీలను పూర్తిగా భర్తీ చేయడం వంటివన్నీ తదుపరి ప్రాధాన్యంలో ఉన్నాయి. అప్పులకు వడ్డీలు కట్టడం, జీతాలు, పెన్షన్లు ఇవ్వడంతోనే ప్రభుత్వాల పనితీరు సరిపోతోంది. కొత్త పథకాలు. ఆలోచనలు లేకుండా పోతున్నాయి. దీనికంతటికీ గుదిబండ పథకాలు,పెన్షన్లే ప్రధాన కారణమని చెప్పుకోవాలి. అయితే ఆదాయం పెరగాలని చూస్తున్న ముఖ్యమంత్రులు ఖర్చులను తగ్గించుకోవడం, దుబారాలు తగ్గించడం, గుదిబండ పథకాలను పక్కన పెట్టడంపై ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం గుదిబండగా మారింది. ఇటీవల ఇంటింటికి బియ్యం సరఫరా పేరుతో జరిగిన దోపిడీకి ఎపి ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. ఇచ్చే రూపాయి బియ్యం కూడా వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీకి గత జగన్ ప్రభుత్వం చేపట్టగా దానిని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. గుడ్డిలో మెల్ల అన్నచందంగా ఇది కొంత ఆదా అయినట్లే భావించాలి. అలాగే దీనివల్ల లబ్దిపొందుతున్న వారిలో ఎంతమంది అర్హులో గుర్తించడం లేదు. గుడ్డిగా బియ్యం సరఫరా చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనీసం సగం కార్డుదారులు అనర్హులని ఏ గ్రామం వెళ్లినా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిని ఏరివేస్తే సగం భారం తప్పుతుంది. కానీ ఓట్లతో ఇమిడివున్న పథకం కావడంతో పాలకులు దీనిజోలికి పోవడం లేదు. పేదలకు పట్టెడన్నంపెట్టాల్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆరామారావు **1983** ఉగాది రోజు ప్రారంభంచారు. పేదలకు అన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉమ్మడి ఎపిలో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు **42** ఏళ్ల కిందటి మాట. కానీ ఇప్పుడు అదే బియ్యం ధర **40** నుంచి **50**కిచేరింది. కానీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కిలో రూపాయకే బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని అమ్ముకోవడం, వ్యాపారం చేసుకోవడం అన్నది జరుగుతోంది. చాలామంది హోటళ్లకు అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దాదాపు **26**రూపాయలకు పైగానే సబ్సిడీ ఇస్తోంది. ఇలా ఖర్చుతో కూడుకున్న పథకం అమలు చేయడం ఎంతవరకు న్యాయం. ప్రజల డబ్బును దుబారా చేస్తున్న ఈ పథకం విధానాన్ని సమీక్షించాలి. ఆదాయ పథకాలపై కాకుండా దుబారా పథకాలపైనా సమీక్షిస్తే నిజాయితీ తెలుస్తుంది. పక్కదారి పడుతున్న పథకంపై కన్నేయాల్సిందే. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించ కుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల జేబులు నింపుతోంది. సిబ్బంది కొరత, కొరవడిన తనిఖీలకు ప్రజల అమాయకత్వం జత కలవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. బియ్యం అక్రమ రవాణా చేయడం నిత్యకృత్యంగా మారినా అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి ప్రేక్షక పాత్రకు పరిమితమవు తున్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే కనీసం ఓ వేయికోట్లు నెలకు ఆదా అవుతాయని ప్రజలు కూడా అంటున్నారు. కొందరు డీలర్లు కార్డులను తమ వద్దే ఉంచుకొని బియ్యాన్ని స్వాహా చేస్తూ రాష్ట్రాలను దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమాయక ప్రజలు చేసేది లేక ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందచేయాలన్న లక్ష్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారు. ఆనాడది సంచలన నిర్ణయంగా నిలిచింది. ఆ తరవాత చంద్రబాబు సిఎం అయ్యాక దానిని ఐదు రూపాయలకు పెంచారు. దీంతో కొంత దుబారా తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కిలో రెండు రూపాయలకు చేశారు. ఇలా చేయడం వల్ల కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు దాగి ఉన్నాయి. దీనిని కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కిలో రూపాయికే మార్చడం ద్వారా దుబారాకు తెరలేపారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల ఏదో ఘనకార్యం చేశామని గొప్పగా ప్రకటించుకున్నారు. తెలంగాణలో మరో అడుగు ముందుకేసి ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. పేదవారి ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశామని మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నారు. రూపాయికి కొతఖర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. చంద్రబాబు మరో అడుగు ముందుకు వేసి దీనిని కూడా నగదు బదిలీగా మార్చాలని చూస్తున్నారు. అంటే నేరుగా డబ్బులు పందేరం చేయడమన్న మాట. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఓట్ల కోసం ఎంతకైనా తెగిస్తారనడానికి ఈ ఒక్క పథకం చాలు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. ఆదాయాలు తెచ్చే శాఖలపై కాదు..ఆదాయాలు పోతున్న శాఖలపైనా సమీక్షించాలి. కిలో బియ్యం పథకంతో పాటు, పేదలకు ఇస్తున్న పెన్షన్లు తదితర పథకాలను కూడా సమీక్షించాలి. ఖచ్చితంగా నిరుపేదలకే పథకాలు అమలయ్యేలా చూడాలి.

# సరిహద్దులు దాటుతున్న సన్నబియ్యం

- **ఆదాయ వనరుగా రూపాయి కిలో పథకం**
- **విషయం తెలిసినా పట్టించుకోని అధికారగణం**



**నిజామాబాద్,మే24( వెలుతురు):**
బియ్యం పథకంపై ఆజమాయిషీ లేకపోవడం వల్ల చౌక బియ్యాన్ని తినడానికి బదులు అమ్ముకోవడానకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇది కొందరికి వనరుగా, మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యంతో హోటళ్లలో టిఫిన్లు తయారవు తున్నాయి. అలాగే సరిహద్దులు దాటి సన్నబియ్యంగా మారుతున్నాయి. పాలకుల దూరాలోచన లేని కారణంగా ఈ బియ్యం కేవలం వ్యాపార దృక్పథంతో సాగుతున్నాయి. సన్నబియ్యం రూపాయికే వస్తాయా అన్నది ఆలోచించడం లేదు. రాయితీ బియ్యం అక్రమ రవాణాను కొందరు వృత్తిగా మార్చుకున్నారు. తెలంగాణ జిల్లాలకు మహారాష్ట్ర అతి సమీపంలో ఉండటం, అక్కడ బియ్యం ధర అధికంగా ఉండటంతో పేదల ఆకలి తీర్చాల్సిన రాయితీ బియ్యాన్ని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. రైళ్లలో అక్రమ రవాణా జరుగుతున్నా, బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం నిత్యం జరుగుతున్నా అవకతవకలకు అడ్డుకట్ట పడడం లేదు. దీనిపై సమీక్షించి కఠినంగా వ్యవహరించడంతో పాటు కిలో రూపాయిని కనీసం ఐదు రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ మొత్తాన్ని రైతుల కు మద్దతు ధరలకు కేటాయిస్తే మరీ మంచిది. వేలకోట్లు దండగమారి పథకానికి ఖర్చు చేస్తున్నారు. ఎపి విడిపోయిన తరవాత కూడా ఇంకా ఈ పథకాన్ని అమలు చేస్తున్న తీరు కారణంగా అవినీతి పెరిగి పోతోంది. వేలకోట్లు ఈ పథకం కోసం ఖర్చవుతున్నా మళ్లీ సమీక్ష చేయలేక పోతున్నారు. ఎక్కడ ఓట్లు పోతాయో అన్న అభయం వెన్నాడుతున్నట్లుగా ఉంది. రేషన్ కార్డులు తగ్గించడమంటే పేదవారికి బియ్యం దక్కకుండా అడ్డుకోవడం కాదు. రేషన్ బియ్యం తినే ప్రతిఒక్కరికీ బియ్యం అందిస్తాం అంటూ ప్రజలు కట్టే పన్నులకు పాతరేస్తున్నారు. చౌకధరలకు తీసుకుని బయట అమ్ముకునే వారిని గుర్తించి తొలగించడం లేదు. కార్డులు తగ్గించకున్నా అక్రమాలపై దృష్టి పెట్టడం లేదు. పేదలకు బియ్యం అందించాలన్న సదుద్దేశ్యాన్ని ఎవరూ కాదనలేరు. కానీ రూపాయికే ఇవ్వాలనుకోవడం, అలా ఇచ్చిన బియ్యం అక్రమంగా తరలకుండా కఠినంగా చర్య తీసుకోకపోవమే ఆక్షేపణీయం.

# మృగాళ్లను బహిరంగంగా ఉరితీయాలి

- **చిన్నారులపై అత్యాచారాలను తీవ్రంగా పరిగణించాలి**
- **కఠినంగా శిక్షలు వేస్తేనే...నేరాలు తగ్గుతాయన్న భావన**




**అమరావతి,మే24( వెలుతురు):**
కఠిన చర్యలు తీసుకోక పోవడం, సకాలంలో శిక్షలు పడకపోవడం వంటి కారణాల వల్ల లైంగిక వేధింపులు, ప్రేమదాడులు, అత్యాచారాలు ఆగడం లేదు. మృగాళ్లు విజృంభిస్తూనే ఉన్నారు. అత్యాచార ఘటనలు సాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటున్నా రోజూ ఎక్కో ఒకచోట ఘటనలు తారసపడుతున్నాయి. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కారణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. మరీ ముఖ్యంగా చిన్నారులను కూడా ఈ రాక్షసులు వదిలి పెట్టడం లేదు. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. పటిష్ట చట్టం తీసుకుని రావడం నిజంగా అభినందనీయం అనుకున్న వారు కూడా ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ కఠిన చట్టాన్ని తీసుకుని వచ్చి అమలు చేయాల్సిఉంది. కడప జిల్లాలో నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేయడం కలకలం రేపింది. దీనిని బట్టి మృగాళ్లలో కించిత్ భయం కూడా కనిపించడం లేదు. కిరాతకుడని ఎన్‌కౌంటర్ చేయడమని ప్రజలాంతా నిలదీసారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు వంటి అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా చట్టాన్ని రూపొందించాలి. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకొని రావాలి. ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్ధారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21రోజుల్లో తీర్పు వచ్చేలా చట్టాలను కఠినం చేయాలి. కానీ ఇటీవలి ఘటనలు మృగాళ్లలో భయాన్ని కలిగించడం లేదని తెలిస్తోంది. ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరకారించందనో లేక తనను ప్రేమించడం లేదనో లేకపోతే..ఒంటరి అమ్మాయిలను లేదా మహిళలను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. రేప్‌లు చేయడం, హత్యలు చేయడం చాలా సులువైన పనిగా చూస్తున్నారు. ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలి. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా చట్టాన్ని రూపొందించారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్‌లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలి. నిజానికి ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది. అయితే చట్టాలు ఎన్ని ఉన్నా ప్రజల్లో మార్పులు మాత్రం రావడం లేదు. దుండగులను కఠినంగా అణచివేస్తే తప్ప మహిళలకు రక్షణ ఉండదని తేలిపోయింది. కఠినంగా అణచివేత చర్యలకు ఉపక్రమించాలన్ని సర్వత్రా విజ్ఞప్తులు వస్తున్నాయి. చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడే వారిని బహిరంగ ఉరితీసే విధానం రావాలి.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

- **పారిశుధ్య నిర్వహణ ప్రథమ కర్తవ్యం**
- **ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం**




**శ్రీకాకుళం,మే24( వెలుతురు):**
వచ్చేది వర్షాకాలం. వర్షాకాలంఓనే సీజనల్ వ్యాధులు ఇబ్బంది పెడుతాయి. ఏటా ఇలాంటి సమ్యలు చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఇప్పటి నుంచే సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి. వర్షాకాల వ్యాధులపై చైతన్యం చేయాల్సి ఉంది. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. కరోనా మరోమారు భయపెడుతోంది. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలకు అలవాటు పడాలి. ఇది కొనసాగితే విషజ్వరాలు లేదా, అంటువ్యాధులు ప్రబలవని వైద్యనిపుణులు అంటున్నారు. ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. అయితే కరోనా పరిస్తితి కారణంగా ఇప్పుడు ప్రజలకు గుణపాఠం వచ్చిందనే చెప్పాలి. అయితే ఇది ఎంతకాలం అన్నది కూడా చూడాలి. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం మరో రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవు తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు.

(ఆధ్యాత్మికం)

# కర్తవ్య బోధన !

**తిరుమల,మే24( వెలుతురు):**
భగవద్గీత పారాయణం ప్రతి ఒక్కరికీ నిత్యకృత్యం కావాలి. శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి కర్తవ్య నిర్వహణ ఎట్లా చేయాలో తెలియక తపన చెందే హృదయానికి ఉపశమనంగా అనుగ్రహించినటువంటి మహోపదేశం భగవద్గీత. అర్జునుడికే కాదు, కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకి సందిగ్ధతకి సమాధానంగా భగవద్గీత ఈ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది, ఏ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది. ఏ పని ఎట్లా చేయాలి, ఎంత వరకు చేయాలి అనే సంశయం కలిగిన వ్యక్తికి ఒక శ్రేయ సాధనంగా భగవద్గీత ఉపయోగపడుతుంది. నాకు కర్తవ్యం ఏమిటో తెలియట్లేదు కానీ, 'ఏ శ్రేయస్యం నిశ్చితం భూహితన్మే' నేను శ్రేయస్సుని కోరుకుంటున్నాను, నాకేది శ్రేయస్సో అది చెప్పు అని అర్జునుడు అడిగినది.

శ్రేయస్సుని పొందాలి అనుకున్నవాడికే ఏమైనా చెప్పడం అవసరం, ఆ శ్రేయస్సు కోరే వ్యక్తి ఏ స్తాయిలో ఉన్నా అందరికి అందేలా శ్రీకృష్ణ భగవానుడు అందించిన ఉపదేశమే భగవద్గీత. అది వ్యక్తి గతంగా చిన్న స్థాయిలో కావచ్చు, యువ స్థాయిలో కావచ్చు, ఒక గృహస్తుగా జీవించే వ్యక్తి స్థాయిలో కావచ్చు, లేక వ్యాపారమో, వాణిజ్యమో, ఔద్యోగికమో ఏదో రకమైన శ్రేయస్సుని పొందాలి, అది అత్మోజ్జీవ నకరమై ఉండాలి అనే వ్యక్తికి భగవంతుడు చేసిన అతి శక్తి వంతమైన ఉపదేశమే శ్రీమద్భగవద్గీత. మనకూ సంశయాలు తీరుతాయి, చేయాల్సిన కర్తవ్యం గుర్తితాం. చేసే తెలివి కలుగుతుంది.

జీవితాన్ని సుఖమయం చేసుకుంటాం. ఉపద్రవాలు వస్తూనే ఉంటాయి, అవి ఉపశమించాలి, అపన్నులైన వ్యక్తులను ఆదుకొనే హృదయ సౌకుమార్యం ఏర్పడాలి. మనం చెదరకుండా ఉండేందుకు మనో ధైర్యం ఏర్పడాలి. ఇవన్నీ కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిద్దాం.

## మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

- కుమారస్వామికి సీఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ,మే24( వెలుతురు):**
హైదరాబాద్‌కు మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఇటీ–వల హైదరాబాద్‌కు 2000 ఈవీ బస్సులు కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం–ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రోఫి–÷–టటె–డ్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు రెట్రో ఫిట్‌మెంట్ అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ దొడ్ల...



**కూకట్ పల్లి మే 24 వెలుతురు:**
టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజాసేవ చేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు.

## ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా...



**కూకట్ పల్లి మే 24 వెలుతురు:**
ఇటీవల బదిలీపై వచ్చిన కూకట్ పల్లి ఏసిపి రవి కిరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎండి. చున్ను పాషా తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీపీని ఘనంగా శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఏసీపీ ని కలిసిన వారిలో నరసింహ, అస్లాం, సచిన్, టింకు, దేవేందర్, ఫయాజ్, తోఫిక్ తదితరులు ఉన్నారు.

## కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ...




**కూకట్ పల్లి మే 24 వెలుతురు:**
తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను టీయూడబ్ల్యూజే కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ వద్ద ఆవిష్కరించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, టియుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహిరు నాగరాజు , సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో కీలక భూమిక పోషించిందని వారు అన్నారు. టీజేఎఫ్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలని జర్నలిస్టు మిత్రులందరికీ పిలుపునిచ్చారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే నాయకులు వి భాస్కరాచారి, కైలాష్ నేత, జాషువా, ఆనంద్ రావు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్, బొమ్మ గోపి, లక్ష్మణ్ గౌడ్, హరికుమార్ చౌదరి, షబ్బీర్, కుల్లరాజు, శ్రీనివాస్ రెడ్డి, హరి, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధుసూదన్ రెడ్డి ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న జనం పల్లి పురేందర్ రెడ్డి....



**కూకట్ పల్లి మే 24 వెలుతురు:**
రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి సోదరుడు జనంపల్లి మధుసూదన్ రెడ్డి ప్రథమ వర్ధంతి వనపర్తి జిల్లా, కొత్తపల్లి గ్రామంలో మాజీ కురుమూర్తి స్వామి దేవాలయ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, చిల్డ్రన్ వెల్ఫేర్ చైర్మన్ సీత దయాకర్, అరవింద్ రెడ్డి, జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు, స్థానిక వివిధ పార్టీల నాయకులు పాల్గొని మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు, మిత్రులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు కృషి..

### - నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం





**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 24**
మండలలోని వివిధ గ్రామలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. సి ఆర్ ఆర్ :నిధుల ద్వారా, 3,రామన్నపేట మండలం లక్ష్మపురం గ్రామం నుండి కొత్తగూడెం వరకు 1 కోటి రూపాయలతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. DMF నిధుల ద్వారా 55.00 లక్షల రూపాయలతో,1).రామన్నపేట పట్టణంలో రూ. 10 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు, 05:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న కబ్రాస్థాన్ ప్రహరిగోడ, నిర్మాణం,05:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న కబ్రాస్థాన్ స్టోర్ రూమ్ నిర్మాణం, 05:00 లక్షల వ్యయంతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. 2).రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో 05:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాఠశాల గదుల మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. 4.రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రా.మంలో 05:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రామన్నపేట మండలం భోగారం గ్రామంలో రూ. 05 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రెయినేజీ %డ% సిసి రోడ్లు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నంద్యాల భిక్షం రెడ్డి, జినుకల ప్రభాకర్ ,గంగుల వెంకట్ రాజారెడ్డి ,పూస బాలకిషన్, బత్తుల క్రిష్ణ గౌడ్ ,గుత్తా నర్సింహారెడ్డి,గోదాసు పృథ్విరాజ్, రెహన్,టౌన్ ప్రెసిడెంట్ జమీరోద్దిన్,చిల్లర కైలాసం ,రామని రమేష్, పూస బాలనర్సిహ్మా, అప్పం లక్ష్మినర్స్, అప్పం రామేశ్వరం, దోమటి లింగారెడ్డి,నాసర్,ఆవుల నర్సింహా, బషీర్ భేగ్,అబ్రహం కుమార్, అక్రమ్ ,గొలుసుల ప్రసాద్ ,సాల్వేరు లింగం,పెద్దగోని వెంకటేష్,బొక్క పురుషతం,బొడ్డు సాలయ్య,మేడి శంకర్ బట్టే సంతోష్, ,బత్తుల నవీన్,లెంకల ప్రవీణ్ ,అజర్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు..

## విద్యను వ్యాపార వస్తువుగా మారుస్తున్న పాలకులు

- పేదలకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారింది
- చౌటుప్పల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులు




**వెలతురు న్యూస్ చౌటుప్పల్, మే 24 :**
ప్రయివేటు,కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వ కనుసన్నల్లో నడుపుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ పేదలకు నాణ్యమైన విద్యను పాలకులు దూరం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శనివారం రోజున నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతుల్లో మాట్లాడుతూ విద్యను వ్యాపార వస్తువుగా మార్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు అందని ద్రాక్షలా మారుతుందాన్నారు, కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులను యదేచ్ఛగా పెంచుకుంటున్నా విద్యా సంబంధిత అధికారులు, పాలకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఎలాంటి అనుమతులు లేకున్నా నారాయణ, చైతన్య వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ఆవహించాయి. ప్రభుత్వాన్ని నడిపే మంత్రులు,ఎంపీ,ఎమ్మెల్యే,టీచర్ ఎం.ఎల్.సి లు విద్యా సంస్థలను నడిపిస్తూ విద్యను వ్యాపారం చేస్తుంటే పేద విద్యార్థులకు ఎం న్యాయం జరుగుతుందని, ప్రభుత్వాలు మారినా పాలకుల బుద్ధి మారడంలేదని, ఇప్పటివరకు తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేకపోవడం విదపై పాలకులకు ఉన్న చిత్త శుద్ధి కనబడుతుందని అన్నారు. వెంటనే ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించి అందరికి సమాన నాణ్యమైన విద్యను అందించాలని అన్నారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడ్య రాజు, చౌటుప్పల్ మండల కార్యదర్శి తెగుల్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, పుట్టల ఉదయ్ కుమార్, పొట్లచెర్వు గాయత్రి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జనభేరి బహిరంగ సభకు మహిళలు తరలిరావాలి





### - జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్

**వనపర్తి వెలుతురు మే 24:**
వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన “జనభేరి” బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీ పొలిటికల్ జెఎసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్ పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని,జనభేరి సభలో మహిళల సమస్యలపై కూడా ప్రధానంగా ప్రస్తావిస్తామన్నారు జిల్లాలోని అన్ని మండలాల నుంచి మహిళలు తరలివచ్చి రాచాల యుగంధర్ అన్నకు మద్దతు పలకాలని కోరారు జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి మరియు జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహీందర్ నాయుడు, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, దుప్పల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపపు కలెక్టరు విజయేందర్ రెడ్డి



**మూడుచింతలపల్లి వెలుతురు మే 24:**
శనివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దమర్రి, కేశవరంలో ధాన్య కొనుగోలు కేంద్రాలను అదనపపు కలెక్టరు పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని పరిశీలించి, అకాల వర్షాల నుండి అన్ని ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, కొనుగోలును వేగవంతం చేయాలని,ధాన్యాన్ని రైస్ మిల్లులకు మారాలని, ఓపీఎంఎస్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు వెంటనే అదనపు వాహనాలను అందించాలని వరి రవాణా కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై శాఖ డిఎం సుగుణ బాయి, డీసీఎస్ఓ, తహశీల్దార్, డీటీసీలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు...

### - కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి మే 24 వెలుతురు:**
రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఎంతో కీలకమని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషాముళ్ళపూడి ప్రదాన రహదరిలోని తులసివనం వద్ద నిత్యం ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తులసి వనం అపార్ట్మెంట్ వాసులు స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే కార్పొరేటర్ సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత జి.ఎచ్.ఎం.సి అధికారులతో చర్చించి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం వెంకటేష్ గౌడ్ దగ్గరుండి రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా స్పీడ్ బ్రేకర్లను వేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వాహనాల వేగాన్ని తగ్గించి, ప్రమాదాలను అరికట్టే విధంగా స్పీడ్ బ్రేకర్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం.ఆర్.కె రెడ్డి, శ్రావణ్ కుమార్, నాగ కృష్ణ, హరి కిషోర్, తులసివనం అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరును ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం






**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 24**
మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కూరెళ్ల నర్సింహ కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,రామన్నపేట పట్టణానికి చెందిన సిందం లింగయ్య కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించి. తదినంతరం రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మల్లం లక్ష్మమ్మ మనుమరాలి వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

## నీర్నంల గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట్ల రాజు




**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 24**
నీర్నంల గ్రామంలో సీసీ కెమెరాలను రామన్నపేట ఎస్సై మల్లయ్య సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సామాజిక కార్యకర్త ఆలకుంట్ల రాజు గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించినారు.సీసీ కెమెరాలు దాత అయినటువంటి ఆలకుంట్ల రాజు, చేతుల మీదుగా ఓపెన్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,జిల్లా యువ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల క్రాంతి కుమార్, సత్య ప్రకాష్,ఆవుల సత్యనారాయణ,తిరుగుల మల్లికార్జున యాదవ్, నోముల దశరథ, సుర్వి సతీశ్, నోముల శివకుమార్, నోముల కృష్ణ, నోముల విష్ణు, నోముల శంకర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రత్యేక పూజల లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 24**
మండలం లక్ష్మపురం, కొత్తగూడెం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి , గ్రామ దేవతల పండుగకు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచే దిశ గా ఉపాధ్యాయులు కృషి చేయాలి

- ఉపాధ్యాయ ముగింపు శిక్షణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- ఉపాధ్యాయ శిక్షణకు హాజరైన ఉపాధ్యాయని ఉపాధ్యాయులు.



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్,అచ్చంపేట:**
అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ లో గత ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచే దిశ గా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. విద్యార్థులకు పాఠశాల ప్రారంభం నాటికి పాఠ్యపుస్తకాలు దుస్తులు ప్రభుత్వం సమకూర్చడం జరుగుతుందని అదేవిధంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులందరూ కూడా శిక్షణలో భాగంగా నేర్చుకున్నటువంటి నైపుణ్య అంశాలను విద్యార్థులకు మరింతగా నేర్చుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలల పనితీరును నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక భాష, గణిత అభివృద్ధి కార్యక్ర మాన్ని కృత్రిమ మేధా ఆధారంగా అభివృద్ధి పరచడం, పాఠశాల విద్య లో నూతనంగా ప్రవేశ పెట్టబడుతున్న కృత్రిమ మేధా పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఎఫ్ఎల్ ఎన్ శిక్షణ రూపొందించ బడిందని దీన్ని ఉపాధ్యా యులు అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యా భివృద్ధికి కృషి



చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జీవన్ కుమార్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్ గౌరీ శంకర్, గోపాల్ రెడ్డి , ఉపాధ్యాయులు సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ స్టేజ్-1 ఉమామహేశ్వర రిజర్వాయర్ భూసేకరణ రైతులకు బల్మూర్ లో అవగాహన సదస్సు.

- భూములు కోల్పోతున్న రైతులకు అండగా ఉంటా,
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**వెలుతురు న్యూస్, బల్మూరు, అమ్రాబాద్:**



బల్మూరు మండలం పరిసర ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన శ్రీ ఉమామహేశ్వర రిజర్వాయర్ ఫేజ్1 సంబంధించిన భూ నిర్వాసితుల సదస్సును బల్మూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రైతుల అభిప్రాయాలను ఈ సందర్భంగా వివిధ గ్రామాల రైతులు మాట్లాడుతూ రిజర్వాయరులో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరంకు కనీసం 35 నుండి 40 లక్షల వరకు నష్టపరిహారం ఇప్పించాలని, అట్టి నష్టపరిహారం డబ్బులు ఒకే విడతలో ఇప్పించాలి. భూములు కోల్పోయిన వారి కుటుంబంలో ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాలు ఇప్పించాలని అదేవిధంగా శిఖం భూములు ఉన్నవారికి కూడా అందరితో సమానంగా నష్టపరిహారం చెల్లించాలని రైతులు సదస్సు కు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను కోరారు. దీనికి ఎమ్మెల్యే భూనిర్వాసితుల షరతులను అంగీకరిస్తూ, ప్రభుత్వ యంత్రాంగం ఈ విషయాన్ని ముఖ్యమంత్రి,, సంభందిత మంత్రులతో చర్చించి, 26-05-2025 రోజున ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క చే రైతులతో ముఖాముఖి నిర్వహిస్తామని రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు.పాల్గొన్నారు.

## ఘనంగా నిత్య సహాయ మాత పండుగ






**మునుగోడు,మే 24 (వెలుతురు):**
మండల కేంద్రంలోని కమ్మగూడెం యేసు నామకరణ దేవాలయంలో శనివారం నిత్య సహాయ మాత పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రోజ్ మెరియన్స్ సభ నుంచి గురువు భాగ్యరాజ్ పాల్గొని దివ్యబలి పూజ సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్థన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలమంతా కలిగిన మేలులకు కృతజ్ఞతగా నిత్య సహాయమాత పండుగ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి,సంఘం బలోపేతానికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. నిత్య సహాయమాత సందేశాన్ని భక్తులకు వివరించారు. సాయంకాలం వేళ గ్రామ పురవీధులలో నిత్య సహాయ మాత విగ్రహాన్ని నూతనంగా ఏర్పాటు చేసిన తేరులో ప్రదక్షిణంగా ఊరేగించారు. నూతనంగా ఏర్పాటు చేసిన తేరును రావెల రమేష్ బాబు మేరి కుటుంబ సభ్యులు దేవాలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను దేవాలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. దివ్యబలి పూజ అనంతరం ఏర్పాటు చేసిన విందు భోజనాన్ని మండల కేంద్రానికి చెందిన చెన్నోజు రాజు రమాదేవి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాతలకి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత గురువులు ప్రతాప్, ధనరాజ్,రాయప్ప, చిన్నయ్య,అంతోని, గ్రామస్తులు మార్నేని ప్రభాకర్, సాగర్, మధు, సుధాకర్, తంబి, జోసఫ్, రాజా,భాస్కర్,రవి, లూర్దురాజు, విజయ్, గ్రెగొరీ, ఆరోగ్యం, ప్రకాష్, జ్వాకిమ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్
- గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించినారు




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వెలుతురు మే 24:**
గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం, అదనపు




కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, తహాసీల్దారు స్వామి కూకట్ పల్లి తహాసీల్దారు కార్యాలయం నుండి పాల్గొన్నారు.

## మూసి నాలా లలో ఉన్న పూడికలను తీయడానికి 14 లక్షల రూపాయల పనులను ప్రారంభించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు మే 24:**
శనివారం రోజున అశోక్ నగర్ మీదుగా చిక్కడపల్లి నుంచి వెళ్తున్న మూసి నాలా లలో ఉన్న పూడికలను తీయడానికి 14 లక్షల రూపాయల వ్యాయామంతో పువ్వు ఉందా పండ్లను హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నాలా చుట్టుపక్కల ఉన్న బస్తీలలో వచ్చేది వర్షాకాలం కాబట్టి వర్షాల వల్ల ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ఈ నాలను శుభపరిస్తే వర్షపు నీరు బస్తీలోకి రాకుండా నాళాలు వెళ్లడానికి అవకాశం ఉంటున్న కారణంగా గత నాలుగు సంవత్సరాలుగా ఈ పనిని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ పవన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రియరాజ్, పూర్ణచందర్, మహేష్, సర్ఫరాజ్, శ్రీనాథ్, జైస్వాల్, భాష, సందీప్, హితేష్ తదితరులు పాల్గొన్నారు



# కవిత ఎపిసోడ్ ను డైవర్ట్ చేయడాకే సీఎంపై విమర్శలు

- బిఆర్ఎస్, బిజెపి బంధంపై కవిత వ్యాఖ్యలు స్పష్టం
- డైనమిక్ లీడర్ రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలి
- లేని యెడల రాష్ట్రంలో కేటీఆర్ ను అడ్డుకుంటాం
- టిపిసిసి నేత డాక్టర్ సగరపు ప్రసాద్ హెచ్చరిక



**ఢిల్లీ వెలుతురు మే 24 :**
కవిత ఎపిసోడ్ ను డైవర్ట్ చేయడాకే సీఎం రేవంత్ పై విమర్శలు చేస్తున్నారని టిపిసిసి నేత డాక్టర్ సగరపు ప్రసాద్ మండి పడ్డారు. తెలంగాణ సంపదను సీఎం రేవంత్ ఢిల్లీ భాషలకు బాసులకు దోచి పెడుతున్నారని కేటీఆర్ చేసిన ఆరోపణలపై టీపీసీసీ నేత డాక్టర్ సగరపు ప్రసాద్ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఢిల్లీ తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ ను డైవర్ట్ చేయడానికి మాజీ మంత్రి కేటీఆర్ ఇలా మాట్లాడారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్, బిజెపిల మధ్య బంధం ఉన్నట్లు కవిత వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయన్నారు. బిఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుందని జోష్యం చెప్పారు. దిక్కు తోచని స్థితిలో కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితమయ్యారని విమర్శించారు. కేటీఆర్ ముక్కు నేలకు రాసి రోజుకు 18 గంటలు పని చేస్తున్న ముఖ్యమంత్రి, డైనమిక్ లీడర్ రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రంలో కేటీఆర్ ఎక్కడ పర్యటించిన అడ్డుకుంటామని హెచ్చరించారు.

## ఆయనే మా ఆధారం.. ప్రాణాలు నిలబెట్టండి.

- తీవ్ర జ్వరం వెంటిలేటర్ పై చికిత్స
- కన్నీటి పర్యంతమవుతున్న భార్యా పిల్లలు.

**నెల్లికుదురు వెలుతురు మే 24:**



మమ్మల్ని పోషించే మా ఆయనే మా ఆధారం..తీవ్ర జ్వరంతో అస్వస్థతకు గురై వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న నిరుపేద యువ కుడైన మా కుటుంబ పెద్ద దిక్కు ప్రాణాలను నిలబెట్టాలని భార్యా పిల్లలు కన్నీటి పర్యంతమవుతూ వేడుకుంటున్నారు. షేక్ పాషా నుగుల్ (26) మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి గత 10 సం.ల క్రితం బ్రతుకుతెరువు కోసం తొర్రూరు మండలం గోపాలగిరి గ్రామం నుంచి వచ్చి ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈయనకు భార్య నస్రీన్ తో పాటు రియాన్(5)సోహెల్ (2)ఇద్దరు కుమారులున్నారు. రెక్కడితేనే డొక్కాడని కుటుంబం వీరిది. ఉన్నట్టుండి 10 రోజుల క్రితం తీవ్ర జ్వరంతో అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స కోసం మానుకోట, వరంగల్, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రూ.5 లక్షలు అప్పు చేసి చికిత్సకు ఖర్చు చేశారు. చేతిలో చిల్లి గవ్వలేదని,ప్రభుత్వమే మెరుగైన చికిత్స అందించాలని,దాతలు ఆపన్న హస్తం అందించి ఆదుకోవాలని విలపిస్తూ భార్య నస్రీన్ పిల్లలు కోరుతున్నారు. సహాయం చేసేవారు 90100 93449 మొబైల్ నెంబర్ కు ఫోన్ పే చేయగలరని వేడుకుంటున్నారు.

## ఓయూలో ఘనంగా బీసీ బిడ్డ ఎమ్మెల్సీ, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించిన బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మే 24:**
టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ 59 వ జన్మదిన దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో సామాన్య బీసీ కుటుంబంలో జన్మించిన మహేష్ కుమార్ గౌడ్ తన రాజకీయ ప్రస్థానాన్ని విద్యార్థి దశ నుంచి ప్రారంభించి ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు నుంచి రాష్ట్ర అధ్యక్షుని వరకు అంచలంచెలుగా ఎదుగుతూ విద్యార్థి యువజన ప్రజా సమస్యల పైన పోరాడుతూ ఒక బీసీ పిసిసి అధ్యక్షునిగా ఎదగడం బీసీలకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ వలిగొండ నరసింహ హంస అధ్యక్షులు నామ సైదులు తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ నవ తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బైరు నాగరాజుగౌడ్ వంగూరి శివ సందీప్ మల్లికార్జున్ విజయ్ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు

## వర్షాలకు కొట్టుకు పోయిన తాత్కాలిక వంతెన

- వంతనపై వెళుతున్న ఆటో బోల్తా

**కొమురం భీం,మే24( వెలుతురు):**
రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం తడిసి రైతులు బాధపడుతున్నారు. ఇంకొన్ని ప్రాంతాల్లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నయా. తాజాగా కొమురం భీమ్ ఆసిఫాబాబ్ జిల్లాలో వరద కారణంగా తాత్కాలికంగా నిర్మించిన వంతెన కొట్టుకుపోయింది. దీంతో వంతెన నుంచి వెళ్తున్న ఆటో ప్రవాహంలో కొట్టుకుపోయింది. అందులో ముగ్గురు ప్రయాణికులు కొంతదూరం కొట్టుకుపోయి.. అతి కష్టం మీద బయటకు వచ్చి ప్రాణాలు రక్షించుకున్నారు. అనంతరం కొట్టు-కుపోయిన ఆటోను జెసిబి సాయంతో వెలికితీశార. తరాలు గడిచినా.. గుండి బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడం లేదని.. ఇప్పటికైనా నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

# నేడు ఎన్‌డిఎ సిఎంలతో ప్రధాని భేటీ

● భేటీకి హాజరు కానున్న డిప్యూటి సిఎంలు



**న్యూఢిల్లీ,మే24( వెలుతురు):**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల కీలక సమావేశం ఆదివారంనాడు న్యూఢిల్లీలో జరుగనుంది. ఈ అత్యున్నత స్థాయి సమావేశం అశోకా హోటల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరుగనుంది. జాతీయ భద్రత, కౌంటర్ టెర్రరిజం, భారత బలగాలు ఇటీవల చేపట్టిన మిలటరీ యాక్షన్, అనంతర క్రమంలో ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు.ఇండియా ఇటీవల విజయవంతంగా కౌంటర్ టెర్రర్ ఆపరేషన్ నిర్వహించడంపై కీలకంగా ఈ సమావేశం జరుగనుందని అధికార వర్గాల సమాచారం. ఆపరేషన్ సిందూర్, మిలటరీ దాడుల అనంతరం భారతదేశం తీసుకున్న విస్తృత భద్రతా వ్యూహంపై నాయకులు సమావేశంలో చర్చిస్తారని చెబుతున్నారు. జాతీయ భద్రత, –టె–ర్రరిజంపై ప్రభుత్వ వైఖరిపై ఈ సమావేశం విస్పష్టమైన సందేశం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఆయా అంశాలపై ఎన్డీయే భాగస్వాముల మధ్య పరస్పర సహకారంపై కూడా చర్చిస్తారు. కాగా, ఇప్పటికే అఖిలపక్ష ఎంపీల బృందం విదేశాల్లో పర్యటిస్తూ, ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగడుతోంది. భారతదేశ సార్వభౌమాధికారాన్ని, భద్రతకు కట్టు–బడి ఉన్నామనే బలమైన సంకేతాలిస్తోంది. ఇదే సమయంలో దేశీయంగా కూడా జాతీయ భద్రతపై భాగస్వామ్య పక్షాలతో ఎన్డీయే సమావేశం ఏర్పాటు చేసి, ఐక్యగళం వినిపించేందుకు సిద్ధమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎపి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పాల్గొంటారు.

# ఉగ్రకదలికలపై దృష్టిసారించిన ఎన్ఐఏ

● సిరాజ్ చుట్టూ దర్యాప్తును ముమ్మరం




**హైదరాబాద్,మే24( వెలుతురు):**
ఉగ్రకదలికలపై తీవ్ర దృష్టిసారించిన జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ, హైదరాబాద్‌లో కీలకంగా మకాం వేసిన సిరాజ్ అనే వ్యక్తి చుట్టూ దర్యాప్తును ముమ్మరం చేసింది. గత ఏడు సంవత్సరాలుగా గ్రూప్స్ పరీక్షల శిక్షణ పేరుతో హైదరాబాద్‌లో తిష్ట వేసిన సిరాజ్, పక్కా వ్యూహంతో కార్యకలాపాలను సాగించినట్లు అధికారులు గుర్తించారు. సిరాజ్‌తో కలిసి ఉన్న సమీర్ అనే వ్యక్తి – హైదరాబాద్, విజయనగరం, ఢిల్లీ, బెంగళూరు, ముంబైలో రెక్కీ చేసినట్లు– తెలిసింది. గత సంవత్సరం నవంబరు 22న ముంబయి అంధేరిలో జరిగిన ఓ మత కార్యక్రమానికి సిరాజ్, సమీర్ హాజరైనట్లు– విచారణలో వెల్లడైంది. అందులో అధాన్ ఖురేషి, దిల్వాన్, మొహిసిన్ షేక్, జసీర్ అలియాస్ అమన్, ఫహాద్, అమిర్ అన్సారీ వంటి వ్యక్తులెందరికీ సంబంధించిన సంబంధాలు కూడా వెలుగుచూశాయి.ఒమన్, సౌదీ దేశాల నుంచి సిరాజ్, సమీర్లకు ఆర్థిక సాయం అందినట్లు గుర్తించిన అధికారులు, ఆ ఛానెళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే యూపీకి చెందిన బాదర్ అనే వ్యక్తి, ఫర్హాన్ మోయినుద్దీన్ అనే వరంగల్ యువకునితో సిరాజ్ సంబంధాలు ఉన్నట్లు– తెలిసింది. బాదర్‌తో సిగ్నల్ యాప్ ద్వారా కాంటాక్ట్‌లో ఉండటం, ఫర్హాన్ కోసం ప్రత్యేకంగా నాలుగు బృందాల గాలింపు చర్యలు కొనసాగించడం ప్రస్తుతం దర్యాప్తులో కీలకాంశంగా మారింది. సిరాజ్ స్థాపించిన సంస్థలో సభ్యత్వం కలిగి ఉన్న ఇతరులను కూడా గుర్తించే ప్రయత్నంలో ఉన్న ఎన్ఐఏ, దేశీయంగా మరియు అంతర్జాతీయంగా ఉగ్రవాద అనుకూల స్వభావమున్న యువకులతో సంబంధాలను విపులంగా పరిశీలిస్తోంది. సిరాజ్, సమీర్ల ఎ÷–లాన్ ఏమిటన్నదానిపై క్లారిటీ– కోసం అధికారులు మరింత లోతుగా ఆరా తీస్తున్నారు. ఈ విచారణతో పాటు–, ఇతర అనుమానాస్పద చర్యలను పసిగట్టి ముందస్తు చర్యలు తీసుకునే దిశగా భద్రతా సంస్థలు సన్నద్ధమవుతున్నాయి.

# రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు

● హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



**హైదరాబాద్,మే24( వెలుతురు):**
తెలంగాణలో రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవ నాలు శనివారం కేరళనుతాకాయి. రాబోయే రెండుమూడు రోజుల్లో తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఏపీ వరకు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగానే ఉన్నాయని తెలిపింది. ఈ నెల 27న పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇక తెలంగాణలో రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు నుంచి ఏడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశాలున్నాయని తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. 26న నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. 27న కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని చెప్పింది. 28న ఆదిలాబాద్, కుమ్రంభీ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో జోడెడ్లలా సంక్షేమం, అభివృద్ధి









**కూసుమంచి వెలుతురు మే 24:**
కాంగ్రెస్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లల పాలన సాగుతోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకుంటూ ప్రతి గ్రామం, మండలంలో ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాము అని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు, తిరుమలాయపాలెం కూసుమంచి మండలాల్లో శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా నుండి మన్నెగూడెం వరకు 3.75 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, 27 కోట్ల అంచనా వ్యయంతో పాతర్లపాడు క్రాస్ రోడ్ నుండి రావి చెట్టు తండా రోడ్డు వరకు రెండు వరుసల రహదారి, మహ్మదాపురంలో బోడతండ నుండి సుబ్లేడు, మేడిదపల్లి రోడ్డు నుండి భవాని గుడి వరకు 3.15 కోట్లతో బిటి రోడ్డు, తెట్టెలపాడు గ్రామంలో ఏడు అంతర్గత సిసి రోడ్లు, గోపాలపురం నుండి జల్లేపల్లి వరకు 38 కోట్ల రూపాయిలతో రెండు వరసల రహదారి పనులు, చిన్న పోచారం నుండి కిష్టాపురం తాళ్ళచెరువు జెడ్పి రోడ్డు వరకు 2.80 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, వీటితోపాటు జీళ్ళచెరువు గ్రామంలో సూర్యాపేట–అశ్వరావుపేట రోడ్డు నందు 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన మాట ప్రకారం మన ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందించాను.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో మరోమారు హత్యలు

● ఇద్దరు టిడిపి కార్యకర్తల దారుణ హత్య
● హంతకులు కూడా టిడిపి వారేనని గుర్తింపు
● ఆధిపత్య పోరుతోనే హత్యలు జరిగాయన్న అనుమానం
● హత్యలతో ఉద్రిక్తంగా పల్నాడు ప్రాంతం
● ఘటనా స్థలిని పరిశీలించిన ఎస్పీ శ్రీనివాసరావు



**పల్నాడు,మే24( వెలుతురు):**
మాచర్ల నియోజకవర్గంలో శనివారం జంట హత్యలు కలకలం రేపాయి. వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ వర్గీయులు దారుణ హత్యకు గురయ్యారు. బైక్‌పై వెళ్తున్న ఇద్దరిని కారుతో ప్రత్యర్థులు ఢీకొట్టారు. కిందపడిన ఇద్దరిని గొడ్డళ్లతో ప్రత్యర్థులు నరికి చంపారు. మృతులు గుండ్లపాడుకు చెందిన వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులుగా గుర్తించారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. రాజకీయ కక్షలే ఈ హత్యలకు దారితీసినట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత జగన్ ప్రభుత్వంలో తోట చంద్రయ్యను వైసీపీ నేతలు నరికి చంపిన విషయం తెలిసిందే. తాజాగా అదే గుండ్లపాడుకు చెందిన ఇద్దరు టీడీపీ వర్గీయులు హత్యకు గురయ్యారు. ఈ విషయం తెలియడంతో జిల్లా ప్రజలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. ఈ దారుణ ఘటన మాచర్ల నియోజకవర్గంతో పాటు– ఏపీవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా నేతలు టీడీపీ హై కమాండ్‌కు తెలిపారు. ఈ హత్యకు సంబంధించిన కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ప్రస్తుతం మాచర్ల నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి ఘటనలు చోటు–చేసుకోకుండా ముందస్తుగా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. హత్యకు పాల్పడిన వారిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఘటన జరిగిన స్థలానికి దగ్గరలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇలాంటి ఘోరమైన ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ మొద్దయ్య, కోటేశ్వరరావులు వివాహానికి వెళ్లి బైకుపై తిరిగి గ్రామానికి వస్తుండగా బోదిలవీడు సమీపంలో కారుతో గుద్దించి హత్య చేశారు. హత్యకు ఉపయోగించిన వాహనం కూడా టీడీపీకి చెందిన తోట వెంకట్రామయ్యది అని తేలింది. కొంతకాలంగా వెంకట్రామయ్య, జవిశెట్టి వెంకటేశ్వర్లు వర్గాల మధ్య ఆధిపత్యపోరు నడుస్తుంది. ఈ నేపథ్యంలోనే పక్కా పథకం ప్రకారం హత్యకు పాల్పడ్డారని చెబుతున్నారు. కారుతో గుద్దించి కిందపడిన వెంటనే వెంకట్రామయ్య రాయితో దాడి చేసి హత్య చేశాడని చెబుతున్నారు. హత్య అనంతరం కారు వదిలిపెట్టి పరారయ్యాడంటున్నారు. మరోవైపు సంఘటనాస్థలాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు. హత్యకు గురైన వ్యక్తులు, హత్య చేసిన వ్యక్తులు ఇద్దరూ టీడీపీకి చెందినవారేనని తెలిపారు.

# గోదావరి జలాలను ఎత్తుకుపోతుంటే చూస్తారా?

● బనకచర్లకు అనుమతతితో తెలంగాణకు బిజెపి ద్రోహం
● దీనిపై వెంటనే కేంద్రాన్ని, ఎపిని నిలదీయాలి
● మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్




**హైదరాబాద్,మే24( వెలుతురు):**
తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకు పోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుంటే, ఎఫ్ఆర్‌బీఎం కింద రికవరీ పెట్టారు, కానీ బనకచర్ల విషయంలో మాత్రం అందుకు భిన్నంగా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మించి రుణం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చారు. తెలంగాణపై సవతి తల్లి ప్రేమ, ఆంధ్రప్రదేశ్‌పై వరాల జల్లులు కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డిపాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపుకు ప్రణాళిక వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడికి మార్గం సుగమం చేస్తున్నారు. కేంద్రాన్ని నిలదీయలేరు, ఏపీతో పోరాటం చేయలేరు. చేతగాని ప్రభుత్వం వల్ల తెలంగాణ నష్టపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి. నీతి అయోగ్ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించి, ఏపీ జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఆపిల్ కు ట్రంప్ మళ్లా వార్నింగ్



**న్యూయార్క్, మే24( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు గట్టి హెచ్చరిక జారీ చేస్తూ అమెరికాలో అమ్ముడయ్యే ఐఫోన్‌లను తప్పనిసరిగా అమెరికాలోనే తయారు చేయాలని స్పష్టం చేశారు. ఒకవేళ భారత్‌లో కానీ లేదా ఇతర దేశాలలో కానీ తయారు చేస్తే వాటిపై కనీసం 25శాతం పన్నులు చెల్లించాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు.ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో.. "అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లు భారత్‌లోనో, లేదా మరెక్కడో కాకుండా అమెరికాలోనే తయారు కావాలని నేను టిమ్ కుక్‌కు చాలా కాలం క్రితమే చెప్పాను" అని పేర్కొన్నారు. ఒకవేళ అలా జరగకపోతే 25శాతం టారిఫ్‌లు కట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వార్త బయటపడగానే ఐఫోన్ తయారీ కంపెనీ ఆపిల్ షేర్లు ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో 3శాతం పైగా పడిపోయాయి.అసలు విషయం ఏమిటంటే.. చైనాపై ట్రంప్ విధించిన పన్నుల కారణంగా ఆపిల్ తన ఐఫోన్ల తయారీని చైనా నుంచి భారత్‌కు మార్చాలని చూస్తోంది. తమ సప్లై చైన్‌లను సర్దుబాటు చేసుకునే ప్రణాళికలో భాగంగా ఈ చర్య చేపట్టింది. అయితే, ఆపిల్ తీసుకున్న ఈ నిర్ణయం ట్రంప్‌కు తీవ్ర ఆగ్రహాన్ని తెచ్చిపెట్టింది. గత వారం తన మిడిల్ ఈస్ట్ పర్యటనలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి.. "నిన్న నాకు టిమ్ కుక్‌తో చిన్న సమస్య వచ్చింది. అతను భారతదేశం అంతటా తయారీ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాడు. మీరు భారతదేశంలో నిర్మించడం నాకు ఇష్టం లేదు. ఆపిల్ అమెరికాలోనే తమ ఉత్పత్తిని పెంచుకోవాలి" అని ట్రంప్ అన్నారు.టారిఫ్‌లు, భౌగోళిక రాజకీయ ఆందోళనల మధ్య చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి వచ్చే ఏడాది చివరి నాటికి తన అమెరికా ఐఫోన్ సరఫరాలో ఎక్కువ భాగాన్ని భారతదేశం నుంచి పొందాలనే ఆపిల్ ప్రణాళికను ట్రంప్ వ్యాఖ్యలు దెబ్బతీశాయి. ప్రస్తుతం ఆపిల్ తన ఐఫోన్‌లలో ఎక్కువ భాగం చైనాలో తయారు చేస్తుంది. అమెరికాలో స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తి అస్సలు లేదు.చైనాలో కోవిడ్ లాక్‌డౌన్‌ల వల్ల అతిపెద్ద ప్లాంట్‌లో ఉత్పత్తి దెబ్బతిన్నప్పుడు, ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ (చైనా) నుంచి ఆపిల్ దాని సరఫరాదారులు వేగంగా దూరంగా కదులుతున్నారు. భారతదేశంలో తయారు చేయబడిన ఐఫోన్‌లలో ఎక్కువ భాగం దక్షిణ భారతదేశంలోని ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ ఫ్యాక్టరీలో అసెంబుల్ చేయబడుతున్నాయి. విస్ట్రాన్ కార్ప్ స్థానిక వ్యాపారాన్ని కొనుగోలు చేసిన టాటా గ్రూప్ ఎలక్ట్రానిక్స్ తయారీ విభాగం, అలాగే భారతదేశంలో పెగట్రాన్ కార్ప్ కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ఈ సంస్థలు కూడా కీలకమైన సరఫరాదారులుగా ఉన్నాయి. టాటా, ఫాక్స్‌కాన్ కూడా దక్షిణ భారతదేశంలో కొత్త ప్లాంట్లను నిర్మిస్తున్నాయి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ గతంలో నివేదించింది. మార్చి వరకు 12 నెలల్లో ఆపిల్ భారతదేశంలో ఏకంగా 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది. ఇది అంతకు ముందు సంవత్సరం కంటే ఉత్పత్తిలో దాదాపు 60శాతం పెరుగుదలను సూచిస్తుంది. ట్రంప్ హెచ్చరికతో ఆపిల్ భవిష్యత్ వ్యూహాలు ఎలా మారతాయో వేచి చూడాలి. అమెరికాలోనే ఐఫోన్‌లను తయారు చేయాలన్న ట్రంప్ ఒత్తిడికి ఆపిల్ లొంగుతుందా, లేక ఇండియాలో విస్తరణ ప్రణాళికలను కొనసాగిస్తుందా అనేది చూడాలి.

# రంగంలోకి సర్వేయర్లు

**కరీంనగర్, మే24( వెలుతురు):**



తెలంగాణలో భూ భారతి చట్టం అమల్లోకి రావటంతో.. కీలక మార్పులు రానున్నాయి. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సర్వే మ్యాప్ తప్పనిసరి చేశారు. దీంతో సర్వేయర్లు కీలకంగా మారనున్నారు. ఈ నేపథ్యంలో తొలి విడత కింద 5 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకువచ్చేందుకు సర్కార్ సిద్ధమైంది.భూ భారతి చట్టం అమల్లోకి రావటంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో కీలక మార్పులు రానున్నాయి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ కింద పలు మండలాల్లో ఈ చట్టం ప్రకారమే సేవలు అందుబాటులో రాగా.. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో సేవలు ప్రారంభం కానున్నాయి. కొత్త చట్టం ప్రకారం.. భూమి రిజిస్ట్రేషన్ కావాలంటే సర్వే మ్యాప్ తప్పనిసరి. కాబట్టి...సర్వేయర్ల వ్యవస్థను బలోపేతం చేసే దిశగా తెలంగాణ కసరత్తు చేస్తోంది.రాష్ట్రంలో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం చేపట్టాలని సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి విడత కింద ఐదు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోబోతున్నారు. ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తి కాగా... వీరందరికీ మే 26వ తేదీ నుంచి ఆయా జిల్లా కేంద్రాల్లోనే శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.సర్వేయర్లకు ఎంపికైన వారికి రెండు నెలల పాటు వీరికి శిక్షణ ఇవ్వనున్నరు. శిక్షణ పూర్తైన వెంటనే ఆయా మండలాల్లో భూవిస్తీర్ణం , భూ లావాదేవీలను బట్టి ఆరు నుంచి ఎనిమిది మంది సర్వేయర్లను నియమించనున్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తాజాగా వెల్లడించారు.రిజిస్ట్రేషన్ సమయంలో ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్ దగ్గర భూములకు సంబంధించిన డాక్యుమెంట్లతోపాటు సర్వే పత్రాన్ని కూడా జత పరచాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగింది. ఇందుకు అనుగుణంగానే సర్వే విభాగాన్ని పూర్తి స్థాయిలో బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్రంలో నిజాం కాలం నుంచి సర్వే జరగని ,ఇప్పటివరకు సర్వే రికార్డులు లేని 413 నక్షా గ్రామాలలో రీసర్వే చేపట్టనున్నారు. ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్ , జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ , ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను ఎంపిక చేశారు.ఈ ఐదు గ్రామాల్లో ముందుగా గ్రామసభలు నిర్వహించి సర్వేకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. నెలరోజుల్లో ఈ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం... అధికారులను ఆదేశించింది. దీంతో అధికారులు ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో సర్వే విజయవంతమైన తర్వాత.. రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో సర్వేకు సిద్ధమయ్యే అవకాశం ఉంది.

# నిర్వాహకులపై మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి అసంతృప్తి

- **నిర్వాహకులు వేశ్యలాగా చూశారంటూ ఇంటర్వ్యూ**

**హైదరాబాద్, మే24( వెలుతురు):**
అందాల పోటీల నిర్వాహకులపై అసంతృప్తితో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి ఈ పోటీల నుంచి తప్పుకున్నట్లు- తెలిసింది. ఆమె హైదరాబాద్‌ను వీడి ఇంగ్లండ్‌కు వెళ్లిపోయినట్లు- సమాచారం. వ్యక్తిగత కారణాలతోనే పోటీల నుంచి తప్పుకున్నట్లు నిర్వాహకులకు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, పోటీ-ల నుంచి తప్పుకున్న తర్వాత 'ది సన్' న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ పోటీ నిర్వాహకులపై తీవ్ర ఆరోపణలు చేసినట్లు తెలిసింది. పోటీ నిర్వాహకులు తనను ఓ వేశ్యగా చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాదు తనతో కొందరు అగౌరవంగా ప్రవర్తించారని చెప్పుకొచ్చింది. వినోదం కోసం మమ్మల్ని వీధుల్లో తిప్పారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు చాలా అసౌకర్యంగా అనిపించిందని చెప్పుకొచ్చింది. అందుకే మనస్తాపంతో పోటీల నుంచి తప్పుకున్నట్లు తన గోడును వెల్లబోసుకుంది. సమాజంలో మార్పు తీసుకురావడానికి, యువతలో స్ఫూర్తి నింపేందుకు నేను అక్కడికి వెళ్లాను. అయితే, అక్కడ పరిస్థితులు వేరు. కొందరిని సంతృప్తి పరిచేందుకు కోతుల్లా ప్రదర్శన ఇచ్చేందుకు మేం అక్కడున్నాం. అలాంటి పరిస్థితుల్లో ఉండాల్సి వస్తుందని నేను కలలో కూడా ఊహించుకోలేదు. చాలా అగౌరవంగా అనిపించింది. మనల్ని అక్కడ ఎంత తక్కువగా చూస్తున్నారో అర్థమైంది' అని ది సన్‌తో మిల్లా తన ఆవేదనను చెప్పుకుంది. ప్రస్తుతం ఆమె కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌కు ఈనెల 31న హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలే పోటీ ఉండనున్నది. ఇప్పటికే జరిగిన పోటీల్లో ఖండాల వారీగా 24 మంది విజేతలను ఎంపిక చేశారు. అందులో ఇండియా నుంచి నందిని గుప్తా ఉన్న విషయం తెలిసిందే. ఫైనల్ రౌండ్‌లో ప్రపంచ సుందరి ఎవరో తేలనున్నది.

# పాపం .జీవనరెడ్డికి కష్టాలు

**కరీంనగర్, మే24( వెలుతురు):**
కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్న జీవన్ రెడ్డికి కష్టాలు ఇప్పట్లో తొలిగేటట్లు కనిపించడం లేదు. జీవన్ రెడ్డికి పదవులు దక్కే అవకాశాలు కనిపించడం లేదు. అలాగని ఆయన పార్టీలో కామ్ గా కూర్చుని ఉండే అవకాశాలు కూడా అంతే కనిపించడం లేదు. జగిత్యాల కాంగ్రెస్ పార్టీకే ఇది పరిమితమయిందనుకుంటే పొరపాటు. అసలు సీనియర్ నేతలకు కాంగ్రెస్ లో పదవులు దక్కుతాయా? అన్న అనుమానం జీవన్ రెడ్డిని చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. సుదీర్ఘకాలంగా, పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా కాంగ్రెస్ జెండాను వదలకుండా పోరాడిన ఈ నేతను ఇలా చులకన చేసిచూడటమేంటన్న కామెంట్స్ సోషల్ మీడియాలో బాగా కనిపిస్తున్నాయి... సీనియర్ నేత జీవన్ రెడ్డి గతంలో తన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురి కావడంతో మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంత ఫ్రస్టేషన్ కు లోనవుతున్నారో అర్థమవుత్నుది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తాను ఎన్నో అవమానాలను



ఎదుర్కొన్నానని, అయినా పార్టీ కోసం భరిస్తూ వస్తున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. కొన్ని దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ లో కీలక నేతగా కొనసాగుతున్నారు. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమయినా తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన కొనసాగుతున్నారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజీవ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న నాటి నుంచి జీవన్ రెడ్డి లో అసహనం పెరిగింది. పార్టీ తనకు అన్యాయం చేస్తుందన్న భావనకు వచ్చినట్లే కనపడుతుంది. నాడే రాజీనామాకు సిద్ధపడిన జీవన్ రెడ్డి హైకమాండ్ పెద్దలు సముదాయించారు. ఢిల్లీపెద్దలు ఫోన్ చేసి మరీ తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దంటూ నచ్చచెప్పారు. తనకు కేబినెట్ లో స్థానం లభిస్తుందని భావించినా పార్టీ హైకమాండ్ కానీ, ఇక్కడ నేతలు కానీ పట్టించుకోక పోవడం జీవన్ రెడ్డిని మనస్తాపానికి గురి చేసినట్లయింది. పార్టీలో పెద్దగా యాక్టివ్ గా కనిపించడం లేదు. అదే సమయంలో జగిత్యాలలోనే ఉంటూ అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయినట్లే కనపడుతుంది.. బీఆర్ఎస్ లోకి జీవన్ రెడ్డి వెళతారని గతంలో ప్రచారం జరిగినప్పటికీ అందులో నిజం లేదని చెబుతున్నారు. కాంగ్రెస్ లోనే ఉంటూ తేల్చుకోవడానికి జీవన్ రెడ్డి సిద్ధమయ్యారని కనిపిస్తుంది. ఇటీవల జగిత్యాల పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి జీవన్ రెడ్డి కొన్ని వినతి పత్రాలు ఇచ్చారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. వాటిని తీసుకున్న పొంగులేటి జీవన్ రెడ్డిని ఆలింగనం చేసుకునేందుకు ప్రయత్నించగా జీవన్ రెడ్డి సున్నితంగా తప్పుకున్నారు. "ఇది మీ ప్రభుత్వం అని, మీరు పాలించుకోండి" అంటూ జీవన్ రెడ్డి అక్కడి నుంచి కామ్ గా వెళ్లిపోయారు. ఇది కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశమైంది

# ఆ దేవుడు చుట్టూ దెయ్యాలు ఎవరు..

**హైదరాబాద్, మే24( వెలుతురు):**
అమెరికాలో కొడుకు గ్రాడ్యుయేషన్ డేకు కవిత వెళ్లిపోయింది. అక్కడ కొడుకు తో కలిసి ఫోటోలు దిగింది. సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కానీ యాదృచ్ఛికంగా గులాబీ క్యాంపు నుంచి ఎటువంటి ప్రశంసలు కవిత పోస్టుకు దక్కలేదు. ఇక కవిత రాసిన లెటర్స్ బయటకు రిలీజ్ కావడంతో ఒక్కసారిగా కలకలం నెలకొంది. ఈ లెటర్స్ పై గులాబీ పార్టీ మౌత్ పీస్ నమస్తే తెలంగాణ..ఏదో గాయి గత్తర చేయబోయింది గాని.. ఇప్పుడు కవితనే నేనే ఆ లెటర్స్ రాశానని ఒప్పుకుంది. మరి ఈ లెక్కన ఆ పార్టీ మౌత్ పీస్ తలకాయ ఎక్కడ పెట్టుకుంటుందో చూడాలి.. అన్నట్టు శంషాబాద్ విమానాశ్రయంలో దిగి దిగగానే కవితను విలేకరులు చుట్టుముట్టారు. వాళ్లు ఏం అడుగుతారో కవితకు తెలుసు. పైగా తన మనసులో ఎలాంటి భావం ఉందో కూడా ఆమెకు తెలుసు. అందుకనే నేరుగా చెప్పేసింది.." ఆ లెటర్స్ రాసింది నేనే. కానీ అది ఇంటర్నల్ మేటర్. అలాంటి లెటర్స్ లీక్ చేసింది ఎవరో మీరే ఇమాజిన్ చేసుకోండి. కెసిఆర్ దేవుడు లాంటి వ్యక్తి. కానీ ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి. కెసిఆర్ లీడర్ షిప్ లోనే పనిచేస్తాను. నాకు వేరే వ్యాపకాలు లేవు. పార్టీలో ఇంటర్నల్ ఇష్యూస్ గురించి ఇలాంటి లెటర్స్ రాయడం మాకు కామనే. కానీ ఈసారి మాత్రమే బయటికి ఎక్స్పోజ్ అయింది. కానీ ఈ లెటర్స్ ని చూసి కాంగ్రెస్, బిజెపి నాయకుకు ఎగిరి ఎగిరి పడుతున్నారు. కోతికి కొబ్బరి హాయ్ దొరికినట్టుగా వారు సంబర పడాల్సిన అవసరం లేదు " ఇవీ విలేకరులతో కవిత మాట్లాడిన మాటలు క్లుప్తంగా..వాస్తవానికి నిన్నటి నుంచి కవిత లెటర్స్ మీద విపరీతమైన చర్చ జరుగుతూనే ఉంది.. కేసీఆర్ క్యాంపు నుంచి ఒక్క ఖండన కూడా రాలేదు. కవిత



వర్గాల నుంచి కూడా ఎటువంటి కూడా రాలేదు. దాసోజు శ్రవణ్ లాంటి కొంతమంది నాయకులు స్పందించినప్పటికీ.. అధికారికంగా గులాబీ పార్టీ నుంచి ఎటువంటి ఖండనలు లేవు. అయితే కవిత పై కెసిఆర్ కు కోపం ఉందని, కేటీఆర్ కూడా అలానే ఉన్నాడని.. శంషాబాద్ లో శుక్రవారం చోటుచేసుకున్న పరిస్థితులు చెబుతున్నాయి. కవిత అమెరికా నుంచి వచ్చిన తర్వాత శంషాబాద్ ప్రాంతానికి గులాబీ పార్టీ నాయకులు రాలేదు. అక్కడ గులాబీ పార్టీ జెండాలు కనిపించలేదు. కేటీఆర్, ఇతర నాయకుల ప్రస్తావన కనిపించలేదు. కేవలం జాగృతి నాయకులు, లీడర్లు మాత్రమే అక్కడ కనిపించారు. టీం కవిత అనే పేరుతో కొన్ని ప్లకార్డులు కనిపించాయి. మొత్తంగా చూస్తే పార్టీ పరంగా ఆమెకు దూరంగా ఉండాలని కెసిఆర్ క్యాంప్ నుంచి ఆదేశాలు వచ్చాయని అనుకోవాలా?కెసిఆర్ దేవుడైతే ఆయన చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరు? కవిత ఎవరిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు? కెసిఆర్ కోటరీలోకి వెళ్లే ధైర్యం కేటీఆర్, హరీష్ రావుకు మాత్రమే ఉంటుంది. మహా అయితే సంతోష్ రావు కొంత పరిధిలోకి వెళ్ళగలడు. అలాంటప్పుడు కెసిఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరు? హరీష్ రావు తో కవితకు విభేదాలు లేవు. అంటే ఒక రకంగా కవిత పొలిటికల్ గ్రోతింగ్ కు కేటీఆర్ అడ్డుపడుతున్నాడా? అందువల్లే ఆమె రాసిన లెటర్ బయటకు వచ్చిందా? అంటే సోదరుడితో ఉన్న అగాధం కాస్త పెరుగుతున్నట్టే భావించాలా? కానీ కవిత వ్యాఖ్యలతో ఒక స్పష్టత వచ్చినట్టు భావిస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.ఒకవేళ ఇది గనుక కేసీఆర్ కుటుంబం ఆడుతున్న నాటకం అయితే.. దానికి కాలమే సమాధానం చెబుతుంది. మొత్తానికి కవిత వేస్తున్న అడుగులు.. ఆమె చేస్తున్న వ్యాఖ్యలు.. ఆలోచనలు జనానికి ఒక క్లారిటీ ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని తండ్రికి ఒక రకమైన హెచ్చరిక పంపింది. ఇప్పుడేమో దయ్యాల ప్రస్తావని తీసుకొచ్చింది. మొత్తంగా కెసిఆర్ అనే వ్యక్తి నీడ నుంచి దూరంగా జరిగి.. సొంతంగా తన రాజకీయ కార్యశాలను నిర్మించుకోబోతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది.

# అడగడుగునా ఉల్లంఘనలే..



**హైదరాబాద్, మే 24, ( వెలుతురు)**
హైదరాబాద్ లోని పాతబస్తీ గుల్బర్ హౌ స్ ఏసీ కంప్రెసర్ పేలిన ఘటనలో సుమారు 17 మంది అమాయకులు అగ్ని ప్రమాదం లో మృతి చెందిన విషయం తెలిసిందే. దాంతోపాటు మైనార్దేవపల్లి చర్లపల్లి వంటి ప్రదేశాల్లోనూ వరుసగా అగ్ని ప్రమాదాలు సంభవించిన విషయం తెలిసిందే. నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని పట్టణ కేంద్రా ల్లో ప్రైవేటు పాఠశాలలు, ఆసుపత్రులు ఇత ర కమర్షియల్ కాంప్లెక్స్ లో ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించకపోవడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో అన్న భ యాందోళన వ్యక్తం అవుతుంది.ఆయా ము న్సిపాలిటీలలో నూతనంగా నిర్మితమవుతున్న భారీ అంతస్తులు సెట్ బ్యాక్, ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఏవి పాటించక పో యినా వాటికి అనుమతులు ఎలా వ స్తున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయా అంతస్తుల నిర్మాణం లోనూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్, ఫర్నిచ ర్, డోర్ కర్టెన్స్, మైక్రోవేవ్స్, ప్రమాదకరమైన కెమికల్స్, ప్లాస్టిక్ వంటి వినియోగం భారీగా పెరిగిందని అనుకోని ప్రమాదం జరిగితే వెదజల్లే దుర్వాసనతో అత్యంత ప్రమా దం సంభవిస్తుందని నిపుణులు చెప్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రధాన పట్టణ కేంద్రాల్లో కమర్షియల్ కాంప్లెక్స్ ల ని ర్మాణం రోజురోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. చూపరులను ఆకట్టుకునేలా ఫర్ని చర్ కర్టన్స్, ఏసీ రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిష న్స్ ఇతర ప్రమాదకర స్థాయిలో మంటలు అంటుకునే విధమైన డెకరేషన్ల సామాగ్రి ఏర్పాటు చేసుకుంటున్నారు. ఎండల తీవ్రత, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ఏదై నా అనుకోని పరిస్థితుల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే అక్కడికి వచ్చే ప్రజలను కాపాడుకునేలా అగ్నిమాపక శాఖ విధించే నిబంధన లు మాత్రం పాటించడం లేదు. అనుమతులు పొందే క్రమంలోనే అగ్నిమాపక శాఖ నుండి ఎన్ఓసి ఉంటేనే అనుమతులిస్తామ ని చెప్పాల్సింది పోయి అందుకు తగిన ము డుపులిస్తే చాలు అనుమతులు ఇట్టే అందుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నా యి.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంగా మారడంతో క్రమంగా ప్రైవేట్ పాఠశాలలు, కళా శాలలు, ఆస్పత్రులు, ఇతర షాపింగ్ కాంప్లెక్స్, రైస్ మిలల్స్, కాటన్ మిల్స్, రెసిడెన్షియల్ నిర్మాణాలు వేల సంఖ్యలో పుట్టుకొచ్చాయి. కానీ కేవలం 20 వాటికి మాత్రమే ఫైర్ సేఫ్టీ అనుమతులు పొందడం విశేషం. మరో పదకొండు వాటికి రెన్యువల్ కూడా చేయాల్సి ఉంది. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఆకాశాన్ని తాకే బిల్డింగులు ఇరుకు ఇరుకుగా ఎన్నో హంగులతో నిర్మాణం చేస్తున్నప్పటికీ సంబంధిత ఫైర్ సేఫ్టీ నిబంధనలు మాత్రం పాటించకపోవడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో అన్న భయం అందరినీ వెంటాడుతుంది. జిప్లస్ ఫోర్ 15 మీటర్ల వరకు కమ ర్షియల్ కాంప్లెక్స్, జి ప్లస్ 5 రెసిడెన్షియల్ కాంప్లెక్స్ 18 మీటర్ల నిర్మాణం కోసం ఫైర్ సే ఫ్టీ అధికారులు అనుమతులు తప్పనిసరి.కానీ నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు ఆకాశాన్ని తాకే అంతస్తులు అక్రమంగా నిర్మితం అవుతున్నాయి. వాటితోపాటు జనావాసాల్లో కొన్ని దుకాణదారులు కూడా ఫైర్ సేఫ్టీ నిబంధనలను తుంగలో తొక్కి విషపూరితమైన పొగ కమ్ముకునే రసాయనాలు ఇతర వ్యర్థాలు బట్టలు చెప్పులు ఇతర దుకాణాలు ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.జిల్లాలో నాగర్ క ర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తిలో ప్రభు త్వ అమ్రాబాద్ ఫైర్ స్టేషన్ ఆఫీస్ ఔట్సోర్సింగ్ పద్ధతిన ఉన్నాయి. ఒక్కో స్టేషన్లో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ తో పాటు ముగ్గురు డ్రైవర్లు ఇద్దరు జంధార్ లు, మరో 10 మంది జవాన్లు చొప్పున 15 మంది ఫైర్ సిబ్బంది పనిచేస్తున్నారు. వీటిల్లో వాటర్ టెండర్ వాహనాలతో పాటు నాగర్ కర్నూల్ ఫైర్ స్టేషన్ కార్యాలయంలో అంబులెన్స్ ఫోర్స్ వాహనం, వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు బోటు కూడా అందుబాటులో ఉంది. ఏదైనా అంతస్తు నిర్మాణం జరిగే క్రమంలోనే ము న్సిపల్ అధికారు లు ఫైర్ సేఫ్టీ ఎన్ఓసి తప్పనిసరి కోరాలి అప్పుడే యాజమాన్యాలు ఫైర్ సేఫ్టీ నిబంధనలను అనుమతు లను పొందే అవకాశం ఉంది. జనం రద్దీగా ఉండే ప్రదే శాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ప్రైవేటు ఆసుపత్రులు, పాఠశాలల్లో ఫైర్ సేఫ్టీ నిబంధన లు తప్పకుండా పాటించాలని సూచిస్తున్నాం. ప్రమాదం జరిగితే సురక్షితంగా బయటపడే మార్గాలను ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

# వెలుతురు

## జనరల్ వార్తలు

https://epaper.velthuru.com


## హైదరాబాద్ కు 2,000 ఎలక్ట్రిక్ బస్సులు



**హైదరాబాద్, మే 24, ( వెలుతురు)**

హైదరాబాద్ నగర వాసులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద 2,000 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హైదరాబాద్‌కు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాలకు బస్సుల కేటాయింపుపై దృష్టి సారించారు. ఈ పథకం కింద హైదరాబాద్‌తో పాటు బెంగళూరుకు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1,000, సూరత్‌కు 600 ఎలక్ట్రిక్ బస్సులను అందజేయనున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రస్తుతం సుస్థిర పట్టణ రవాణా దిశగా దృఢమైన అడుగులు వేస్తూ ముందుకు సాగుతోంది అన్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు, నగరాలు ప్రజా రవాణాను మరింత పరిశుభ్రంగా, సైకర్యవంతంగా మార్చేందుకు ఈవీ బస్సులను చురుకుగా స్వీకరిస్తున్నాయని అన్నారు. తాము ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించడమే కాకుండా, కొత్త ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణతో భారత రవాణా వ్యవస్థ భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన చెప్పుకొచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పీఎం ఈ-డ్రైవ్ హామీని నెరవేర్చేందుకు తాము కట్టుబడి ఉన్నామని కేంద్రమంత్రి తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం ద్వారా 2024 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు రూ. 10,900 కోట్ల వ్యయంతో 14,028 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేవాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నామని ఆయన తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ ప్రయత్నాలలో ఒకటిగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకం కింద కొనుగోలుదారులు డిమాండ్ ఇన్సెంటివ్‌ను పొందేందుకు ఈ-వోచర్లను కూడా మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిందన్నారు. ఇవే కాకుండా పీఎం ఈ-డ్రైవ్ కింద ఈ-అంబులెన్స్‌లు, ఈ-ట్రక్కులను కూడా కేంద్ర అందుబాటులోకి తీసుకురానుందన్నారు. ఇందు కోసం రూ. 500 కోట్లు కేటాయించినట్టు మంత్రి తెలిపారు.

## కాంగ్రెస్ లో సీనియర్లు వర్సెస్ జూనియర్లు..



**హైదరాబాద్, మే 24, ( వెలుతురు)**

తెలంగాణ కాంగ్రెస్ లో సీనియర్లు వర్సెస్ జూనియర్లు మధ్య వార్ పార్టీకి కొత్తకాదు. అలకలు , బహిరంగ విమర్శలు, బాహాబాహీ బలప్రదర్శనలు సర్వసాధారణం. ఇన్ని జరిగినా, జరుగుతున్నా.. తెలంగాణలో రేవంత్ సారథ్యంలో అధికారం చేపట్టి అలా ముందుకు సాగుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. తాజాగా కరీంనగర్ జిల్లా జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్నరాజకీయ రచ్చ సీఎం రేవంత్ రెడ్డికి కొత్త తలనొప్పిగా మారింది. కొందరు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు జీవన్ రెడ్డి నియోజకవర్గం అంటేనే హడలిపోతున్నారు. అక్కడ సొంతపార్టీలో వర్గపోరులో తామెందుకు ఇరుక్కోవడం అనుకుని జగిత్యాలకు దూరంగా ఉంటున్నారు. తాజాగా మంత్రి పొంగులేటి ముందే జీవన్ రెడ్డి ఆగ్రహం చూసిన కాంగ్రెస్ నేతలకు పార్టీలో ఏం జరుగుతుందో అర్థంకాని అయోమయం నెలకొంది. ఇక మీ రాజ్యం.. మీరే ఏలుకోండి.. అంటూ పొంగులేటి ముఖంమీదే అనేశారు జీవన్ రెడ్డి. రాకరాక కాంగ్రెస్ కు అధికారం చేతికొస్తే ,అదేపార్టీలో ఉన్న సీనియర్ నేత జీవన్ రెడ్డి అలా అనేశారేంటి, ఆయన అంతలా రగిలిపోవడం వెనుక ఏం జరుగుతోంది అనే ఆసక్తి తెలంగాణ రాజకీయాల హీటెక్కిస్తోంది. తెంగాణ కాంగ్రెస్‌లో జీవన్ రెడ్డి వీహెచ్ తరువాత అంతటి సీనియర్ నేత, ఆరు సార్లు ఎమ్మెల్యేగా , ఓసారి ఎమ్మెల్సీగా గెలుపొందిన జీవన్ రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడు పట్టించుకునే నాథుడే లేడు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తల మద్దతు దండిగా ఉన్నా, హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న రాజకీయాలు జీవన్ రెడ్డికి మంటెక్కిస్తున్నాయి. గత ఎన్నికల్లో తనకు ప్రత్యర్ధిగా పోటీ చేసి గెలిచిన బిఆర్ ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బ్షిఆర్‌ఎస్ వీడి హైదర్షాబాద్‌లో రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆ రోజు మొదలు జీవన్ రెడ్డికి కంటిమీద కునుకులేదంటే అతిశయోక్తికాదు. నా ప్రత్యర్థినే , నా అనుమతి లేకుండా కాంగ్రెస్‌లోకి ఎలా చేర్చుకుంటారు. పార్టీ కోసం సర్వం త్యాగం చేసిన తనను కాదని, సంజయ్‌ను అందలం ఎక్కిస్తారా అంటూ జీవన్ రెడ్డి రగిలిపోతున్నారు. అనేక సందర్భాల్లో తన అసంతృప్తిని బహిరంగంగానే బయటపెట్టారు. రేవంత్ నాయకత్వంలో ఏర్పడ్డ ప్రభుత్వంలో సీనియర్లను పట్టించుకోవడంలేదంటూ రగిలిపోతున్నారు. ఇలా జగిత్యాల సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేయకుండానే భగ్గుమంటోంది. ఆ సెగలు జగిత్యాలను రాజకీయలను మాత్రమేకాదు, ఏకంగా తెలంగాణ అంతటా వ్యాపిస్తున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి సైతం జోక్యం చేసుకోవడానికి సాహసం చేయలేనంతలా వివాదం ముదిరిపోయింది. జీవన్ రెడ్డి ఆవేదన రెవంత్ రెడ్డి కోటరీకి పట్టడంలేదని విమర్శలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో రేవంత్ తీరుపై అసంతృప్తిగా ఉన్న కొందరు మంత్రులు, సీనియర్లు జీవన్ రెడ్డికి మద్దతుగా ఏకమవుతున్నారట. ఇటీవల జీవన్ రెడ్డిని కలసి మంత్రి దామోదర రాజనర్సింహ చేసి వ్యాఖ్యలు ఆసక్తిగా మారాయి. జీవన్ రెడ్డి కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడు, పార్టీ కోసం ఎంతో చేశారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డిని వదులుకోదంటూ మద్దతుగా నిలబడ్డారు. ఇలా రేవంత్ వర్గం మంత్రులు జీవన్ రెడ్డికి అంటి ముట్టనట్లు ఉంటే, సీనియర్లు మాత్రం మేమున్నామంటూ భరోసా ఇస్తున్నారట. ఇలాంటి టైంలో తాను స్పందిస్తే రెండు వర్గాలుగా మారి పరిస్దితి మరింత చేయిదాటుందని భావించిన రేవంత్ రెడ్డి వ్యూహాత్మక మౌనం వహిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. మొత్తానికి బిఆర్‌ఎస్ నుంచి వస్తున్నారుగా రారమ్మంటూ సంజయ్ ను కాంగ్రెస్ లోకి ఆహ్వానించి, ప్రతిపక్షానికి షాకిచ్చామనే ఆనందం ఓవైపు, తీరా పార్టీలోకి వచ్చాక జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు , జీవన్ రెడ్డితోపాటు సీనియర్ల నుంచి వస్తున్న విమర్శలు రేవంత్ కి తలనొప్పిగా మారాయట.

# గంటా శ్రీనివాస్ కొడుకు తెలిసి తెలియనతనమా...

**విశాఖపట్టణం, మే 24, ( వెలుతురు)**

జోహార్ ఎన్టీఆర్, అంటూ అదే ఫ్లో లో బతికి ఉన్న వాళ్లకు జోహార్ చెప్పేశారు? ఓ యువనేత. రాజకీయాల్లో ఓటమి తెలియని మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ కొడుకు నోటి నుండి వచ్చిన పలుకులివి. తండ్రి ఏమో రాజకీయాల్ని శాసించే స్థాయికి ఎదిగి ఓటమి తెలియని నాయకుడిగా ముద్ర వేయించుకుంటే రాజకీయ ఆరంగేట్రానికి సిద్ధంగా ఉన్న కొడుకు రవితేజ తన తెలిసీ తెలియనితనంతో అందరిలో నవ్వులపాలవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ముఖ్యంగా ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాల్లో ఓటమి తెలియని నాయకుడు ఎవరు అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు మాజీ మంత్రి ప్రస్తుత భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు... ఓటమి ఎరగని రాజకీయ నాయకుడిగా పేరున్న గంటా శ్రీనివాసరావు 4 సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపీగా గెలిచి తన రాజకీయ ప్రయాణంలో ఓటమిని దరిదాపులకు రాకుండా జాగ్రత్త పడుతూ వస్తున్నారు. టీడీపీ నుంచి పీఆర్పీకి, అక్కడ నుంచి కాంగ్రెస్‌కి తర్వాత తిరిగి టీడీపీకి వచ్చిన గంటా శ్రీనివాస్ తన ఇమేజ్‌కి ఎక్కడా డ్యామేజ్ అవ్వకుండా పాతికేళ్ల రాజకీయ జీవితంలో ఓ మెట్టు పైకి ఎదుగుతూనే వచ్చారు. అలాంటి మాజీ మంత్రికి ఇప్పుడు కొడుకు రూపంలో కొత్త తలనొప్పి మొదలైందంట. రాజకీయ నాయకుల్లో అత్యధికులు కచ్చితంగా రాజకీయ వారసత్వాన్ని తెరమీదకి తీసుకొచ్చి తమ బిడ్డల్ని గ్రాండ్ లాంచ్ చేస్తారు. అలాగే గంటా శ్రీనివాస్ తన కొడుకు రవితేజని రాజకీయాల్లో గ్రాండ్‌గా లాంచింగ్ చేయడానికి ప్లాన్ చేశారు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక భీమిలి నుండి గెలిచిన ఆయన భీమిలి నియోజకవర్గం పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో తనతో పాటు తన కొడుకును కూడా ముందు పెట్టి నడిపిస్తున్నారు. గత సంవత్సర కాలంగా భీమిలి నియోజకవర్గంలో జరిగే అధికారిక కార్యక్రమాల్లో గంటా కొడుకు రవితేజ అన్ని తానై ముందుండి నడిపిస్తున్నారు. ఇప్పటివరకు అన్ని ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో ముందు ఉండి పనులు చేస్తున్న రవితేజ పెద్దగా ప్రసంగాలు చేయలేదు. స్టేజీ మీద మాట్లాడితే ఒక్క నిమిషానికి మించి ఏ రోజు మాట్లాడింది లేదు. అలాంటి గంటా రవితేజ తాజాగా భీమిలి నియోజకవర్గంలో జరిగిన మినీ మహానాడులో తన తండ్రితో పాటు నియోజకవర్గంలోని కీలకమైన రాజకీయ నాయకుల సమక్షంలో క్యాడర్‌ని ఉత్సాహపరచడానికి మాట్లాడుతూ నోరు జారి జోహార్ సీఎం సార్, జోహార్ లోకేష్ అన్నయ్య అంటూ నినాదాలు చేశారు. రవితేజ తెలిసీ తెలియక కనబర్చిన అత్యుత్సాహాన్ని కేడర్ మొత్తం ఫాలో అయింది. చేసిన తప్పును గుర్తించి సరిదిద్దుకునే లోపే జరగాల్సిన డ్యామేజ్ మొత్తం జరిగిపోయింది. రవితేజ మినీ మహానాడు స్టేజి మీద మాట్లాడిన ఈ మాటలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. బ్రతికున్న వాళ్లకు జోహార్లు ఏంటయ్యా అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తూ ట్రోల్ చేస్తున్నారు. ఆ వ్యాఖ్యలతో గంటా వారసుడు నవ్వులపాలు అవుతున్నా... ఇంతకాలం ఆయన ఎవరో తెలియని వారికి కూడా పరిచయమవుతున్నారంట. గంటా రవితేజ తెలియని వారు ఉండరు అనే అంతగా సోషల్ మీడియాలో పాపులర్ అవుతున్నారు. గంటా శ్రీనివాస్ తన కొడుకుని సినిమా ఇండస్ట్రీలో హీరోగా నిలబెట్టి కొత్త ఇమేజ్ క్రియేట్ చేయాలనుకున్నారు. స్టార్ డైరెక్టర్ జయంత్ సి పరాన్జీతో పవర్ ఫుల్ పోలీస్ క్యారెక్టర్‌తో జై దేవ్ అనే మూవీతో గంట రవితేజను లాంచ్ కూడా చేశారు. జయదేవ్ సినిమా డిజాస్టర్ కావడంతో గంటా రవితేజ తనకి సినిమాలు సరిపడవు అనుకున్నారో ఏమో? మొదటి సినిమాతోనే సినిమా ఇండస్ట్రీకి గుడ్‌బై చెప్పేసి తండ్రి రాజకీయ వారసుడిగా ఓనమాలు నేర్చుకోవడం మొదలుపెట్టారు. టీడీపీ అధికారంలో ఉన్న ప్రస్తుత తరుణంలో జరుగుతున్న మినీ మహానాడు తన ఆ రాజకీయ ఆరంగేట్రానికి సరైన సమయం అని భావించిన రవితేజకు తొలి పొలిటికల్ ప్రసంగంలోనే చుక్కెదురవ్వడంతో.. ఆయన భవిష్యత్తు రాజకీయం ఎలా ఉండబోతుందన్న సందేహాలు మొదలయ్యాయి. 2024 ఎన్నికల బరిలో తన వారసుడ్ని ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించాలని గంట శ్రీనివాస్ ప్రయత్నం చేసినట్లు జోరుగా ప్రచారం సాగింది. చంద్రబాబు దగ్గర కూడా తన కొడుకుకి సీటు ఇవ్వాలని గంటా కోరినట్లు అప్పట్లో టాక్ నడిచింది. 2024 ఎన్నికల్లో ప్రతి సీటు టీడీపీకి కీలకం కావడంతో చంద్రబాబు నిరాకరించడంతో గంట తానే స్వయంగా భీమిలి బరిలోకి దిగి విజయం సాధించారు. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కచ్చితంగా గంట శ్రీనివాస్ కు మంత్రి పదవి వస్తుందని అందరూ భావించారు. అయితే ఎవరు ఊహించని విధంగా చంద్రబాబు మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడంతో ఆయనకు నిరాశే మిగిలింది. మంత్రి పదవి రాకపోవడంతో నియోజకవర్గ మీద కొంత ఫోకస్ తగ్గించిన గంటా తన వారసుడ్ని ప్రమోట్ చేసుకునే పనిలో పడ్డారంట. రవితేజను భీమిలి నియోజకవర్గంలో బలమైన నేతగా తయారు చేయడానికి ఇదే సరైన సమయం అని భావిస్తున్న మాజీ మంత్రి పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో కుమారుడ్ని ముందు పెట్టి నడిపిస్తున్నారంట. తీరా చూస్తే రవితేజ మినీ మహానాడు స్పీచ్‌తో అందరికీ కామెడీగా మారిపోయారు. మరి సినిమాల్లో ఫ్లాప్ అయిన ఆయన పొలిటికల్ స్క్రీన్‌పై ఏ మాత్రం రాణిస్తారో చూడాలి.



# కవిత వేరు కుంపటేనా

**హైదరాబాద్, మే 24, ( వెలుతురు)**

బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత పార్టీ అధినేత కేసీఆర్ కు లేఖ రాశారు. పార్టీలోని పరిస్థితులను ఇందులో ప్రస్తావించారు. కొన్ని పాజిటివ్ అంశాలను పేర్కొంటూనే . మరికొన్ని లోపాలను సూటిగా ఎత్తి చూపారు. కవిత రాసిన లేఖ బయటికి రావటంతో . బీఆర్‌ఎస్ లో అసలేం జరుగుతోందన్న చర్చ హాట్ టాపిక్ గా మారింది. తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన ఓ లేఖ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఏకంగా పార్టీ అధినేత, తండ్రి అయిన కేసీఆర్ కే ఈ లేఖను సంధించారు. పార్టీలోని పరిస్థితులను వివరించే ప్రయత్నం చేశారు. కవిత తీరుపై రాజకీయవర్గాల్లోనే కాదు సొంత పార్టీలోనూ చర్చ జరుగుతోంది. పార్టీ పగ్గాల విషయంలోనే ఇదంతా జరుగుతుందా..? అన్న డిస్కషన్ కూడా తెరపైకి వస్తోంది. ఇప్పటివరకు పార్టీలో కేసీఆర్ తర్వాత . కేటీఆర్, హరీశ్ రావ్ అంతా తామై నడిపిస్తున్నారు. భవిష్యత్తులో వీరిలోనే ఒకరికి పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశం లేకపోలేదు. ఈ విషయంలో కవితకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే కవిత కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో కూడా ఉన్నారనే ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. ఈ కోణంలోనే ఆమె ఇదంతా చేస్తున్నారనే వాదన కూడా వినిపిస్తోంది. ఓవైపు పాజిటివ్ అంశాలను ప్రస్తావిస్తూనే . మరోవైపు లోపాలను సూటిగా చూపారు. ఇందుకు సంంబంధించిన ఓ లేఖ బయటికి రావటంతో . అసలు బీఆర్‌ఎస్ లో ఏం జరుగుతోంది ? కుటుంబ విభేధాలు తారాస్థాయికి చేరాయా..? మరేమైనా పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయా..? వంటి అంశాలు తెరపైకి వస్తున్నాయి'మై డియర్ డాడీ' అంటూ ఎమ్మెల్సీ కవిత ఆరు పేజీల లేఖ రాసినట్లు తెలుస్తోంది. పాజిటివ్, నెగెటివ్ ఫీడ్ బ్యాక్ అంటూ వివరంగా లేఖ రాశారు. ఎల్కతుర్తి సభ గురించి ఇందులో పలు అంశాలను ప్రస్తావించారు. ఓ రకంగా సభ నిర్వహణ తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. సభా వేదికపై పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. పార్టీ ఆవిర్భావం నుంచి అండగా నిలిచిన నాయకులు, ధూంధాం కార్యకర్తలు ప్రసంగించి ఉంటే.. అది శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపి ఉండేదన్నారు. పార్టీ లీడర్స్‌కు యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖ ద్వారా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. బీజేపీపై 2 నిమిషాలే మాట్లాడడంతో అనుమానాలు బలపడుతున్నాయని బీజేపీ వల్ల తాను కూడా చాలా ఇబ్బందిపడ్డాను అని గుర్తు చేశారు. సభా వేదిక నుంచి బీజేపీని టార్గెట్ చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పోటీ చేయకుండా బీజేపీకి మద్దతు ఇచ్చిందనే సందేశాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిందని ఇది పార్టీకి ప్రతికూలంగా మారిందని కవిత గుర్తు చేశారు. వక్ఫ్ బిల్లుపై మాట్లాడి ఉంటే బాగుండేదని బీసీలకు 42 శాతం కోటా అంశం విస్మరించినట్లు కవిత తన లేఖలో గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణపై కూడా మాట్లాడలేదని చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీకి నిర్దిష్టమైన కార్యక్రమాలు, మార్గదర్శకాలు అవసరమని అంతా భావించారని కానీ వరంగల్ సభలో అలాంటి స్పష్టత కొరవడిందని ప్రస్తావించారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం, తెలంగాణ గీతం విషయం వంటి అంశాలను కూడా ఇందులో పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో కవిత ఉన్నారు. ఆమె విదేశాల్లో ఉంటున్న సమయంలో లేఖ బయటికి రావటంతో బీఆర్‌ఎస్ పార్టీ నేతలు, శ్రేణులు ఉలికిపాటుకు గురవుతున్నారు. అసలు పార్టీలో ఏం జరుగుతోందని చర్చించుకున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత . కొద్దిరోజుల్లోనే బీఆర్‌ఎస్ పార్టీ మళ్లీ లైన్ లోకి వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఖాతా కూడా తెరవలేకపోయిన ఆ పార్టీ . ఆ తర్వాత ఒక్కో కార్యక్రమాన్ని తీసుకుంటే ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నాలను బలంగా చేసింది. ఈ విషయంలో సక్సెస్ అవుతూనే వచ్చింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏ చిన్న అవకాశాన్ని కూడా చేజారనివ్వకుండా సద్వినియోగం చేసుకున్నట్లు కనిపించింది. కట్ చేస్తే పార్టీ రజతోత్సవ సభను బీఆర్‌ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నాలుగైదు నెలలుగా కసరత్తు చేయగా ఏప్రిల్ లో సభను నిర్వహించింది. భారీ స్థాయిలో జనసమీకరణ చేయటంతో సభ గ్రాండ్ సక్సెస్ అయింది. అయితే సభ తర్వాత అనేక అంశాలు తెరపైకి వస్తున్నాయి. నిజానికి సభ ఏర్పాట్ల బాధ్యతలను ముందుగా హరీశ్ రావుకు అప్పగించారు. దీంతో ఆయన పలుమార్లు క్షేత్రస్థాయిలో కూడా పర్యటించారు. సభ కోసం స్థలాలను కూడా పరిశీలించారు. అయితే ఉన్నట్టుండి హరీశ్ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత కేటీఆర్ సీన్ లోకి వచ్చారు. అయితే హరీశ్ రావును తప్పించారా..? లేక తప్పుకున్నారా..? అన్న చర్చ గట్టిగా జరిగింది. ఇక రజతోత్సవ సభ వేదికపై కేవలం కేసీఆర్, కేటీఆర్ ఫొటోలను మాత్రం ప్రదర్శించారు. కేటీఆర్ కు పార్టీ నాయకత్వ బాధ్యతలను అప్పగించే కోణంలోనే ఇదంతా జరుగుతుందా..? అన్న చర్చ జోరుగా తెరపైకి వచ్చింది. నిజానికి కూడా వేదికపై ఏ ఇతర నాయకుల ఫొటోలకు కూడా అవకాశం కల్పించలేదు. అంతేకాదు పార్టీ వేదికపై కేవలం కేసీఆర్ మాత్రమే మాట్లాడారు. ఏ ఒక్క నాయకుడికి కూడా అవకాశం ఇవ్వలేదు. కొంతకాలంగా బీఆర్‌ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ కవిత తీరు కూడా చర్చనీయాంశంగా మారింది. బీసీ అజెండాతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకెళు న్నారు. బీఆర్‌ఎస్ పార్టీ జెండా కాకుండా . కవిత కేంద్రంగానే ఇదంతా నడుస్తోంది. జిల్లా పర్యటనలు చేస్తూ తమ మార్క్ ను చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలే మే డే కార్యక్రమంలో పాల్గొన్న ఆమె కొన్ని సీరియస్ కామెంట్స్ చేసింది భౌగోళిక తెలంగాణ మాత్రమే సాధించుకున్నాం. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయాం. భూమి ఉన్న వాళ్లకే పంట పెట్టుబడి సాయం ఇచ్చాం. కానీ ఏమీ లేనివాళ్లకు ఏం చేయలేకపోయాం" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సరిగ్గా ఈ వ్యాఖ్యలను ప్రత్యర్థి రాజకీయ పార్టీలు అస్త్రంగా మలుచుకున్నాయి. గత పదేళ్ల పాటు అధికారంలోకి ఉన్నది బీఆర్‌ఎస్ పార్టీనే కదా సామాజిక తెలంగాణ దిశగా ఎందుకు అడుగులు వేయలేకపోయారంటూ ప్రశ్నలు ఎక్కుబెట్టారు. అంతేకాదు రైతుబంధు విషయంలో పలు ప్రశ్నలను సంధించారు. కవిత వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు కూడా సమర్థించుకోలేని పరిస్థితి ఏర్పడినట్లు అయింది. దీంతో ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీలోనూ చర్చనీయాంశంగా మారిపోయాయి. ఇటీవలే మీడియాతో మాట్లాడిన కవిత తనపై కుట్రలు చేస్తున్నారంటూ కూడా మాట్లాడారు. వాళ్లెవరో తనకు తెలుసని టైమ్ వచ్చినప్పుడు బయటపెడతానంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించాల్సిన బాధ్యత పార్టీపై కూడా ఉందంటూ ఆవేదనను వ్యక్తపరిచేలా మాట్లాడారు. అయితే కవిత . పార్టీలోని ఓ కీలక నేతను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని పార్టీ అధినేత కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లారంట..! ఎమ్మెల్సీ కవిత తీరు చూస్తుంటే పార్టీలోని పరిస్థితులపై ఆమె తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ఆమె చేసిన కొన్ని వ్యాఖ్యలే ఇందుకు బలం చేకూరుస్తున్నాయని చెప్పొచ్చు. పార్టీ నుంచి తనని సైడ్ చేస్తున్నారనే భావన ఆమెలో బలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పార్టీలో తన ప్రియారిటీని తగ్గించే పరిణామాలు కనిపిస్తున్నాయనే భావనలో కూడా కవిత ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే .ఆమ సొంతగా పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. పూలే విగ్రహా ఏర్పాటు, బీసీలకు రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్ల వంటి పలు అంశాలపై కవిత ప్రధానంగా పోరాడుతున్నారు. దీక్షలతో పాటు పలు కార్యక్రమాలను కూడా చేపట్టారు. అంతేకాదు జిల్లాల పర్యటనలు కూడా చేస్తున్నారు. మరోవైపు జాగృతితో పాటు అనుబంధ సంఘాలను కూడా బలోపేతం చేస్తున్నారు. ఇటీవలనే జాగృతి అనుబంధ సంఘాలకు కొత్త కమిటీలను కూడా ప్రకటించారు. మొత్తంగా తన కార్యక్రమాలకు మరింత పదును పెట్టే దిశగా కవిత అడుగులు వేస్తున్నారు. నిజానికి ప్రస్తుతం బయటికి వచ్చిన లేఖ ఎల్కతుర్తి సభ తర్వాత కవిత . కేసీఆర్ కు రాసినట్లు తెలుస్తోంది. మొత్తంగా కవిత రాసిన లేఖ వ్యవహారం బీఆర్‌ఎస్ లోనే కాదు రాజకీయవర్గాల్లోనూ సంచలనంగా మారింది. ఈ లేఖ వ్యవహారం పార్టీ అంతర్గత సమస్య వరకే ఉంటుందా..? లేక సరికొత్త రాజకీయ పరిణామాలకు దారి తీస్తుందా ? అనేది చూడాలి.!



## 29 నుంచి దోస్త్ సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, మే 24, ( వెలుతురు)**

తెలంగాణలో డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం దోస్త్ - 2025 షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ల గడువు ముగిసింది. మరోవైపు వెబ్ ఆప్షన్ల గడువు కూడా పూర్తి కానుంది. మరికొన్ని గంటలు మాత్రమే ఉండటంతో.. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. దోస్త్ ఫస్ట్ ఫేజ్ కు సంబంధించి 87వేలకుపైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. వీరిలో 50 వేలకుపైగా మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. మిగిలిపోయిన విద్యార్థులు కూడా https://dost. cgg.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. మే 29వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్లను కేటాయించనున్నారు. దోస్త్ 2025 ఫస్ట్ ఫేజ్ లో సీట్లు పొందే విద్యార్థులు మే 30వ తేదీ నుంచి ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలి. ఈ గడువు జూన్ 6వ తేదీతో ముగుస్తుంది. సీటు పొందిన కాలేజీలో రిపోర్టింగ్ చేయకపోతే%ి% వారి సీటు రద్దు అవుతుంది. మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుంచి ప్రారంభవుతాయి. దోస్త్ ఫస్ట్ ఫేజ్ లో సీటు పొందే విద్యార్థులు https://dost.cgg.gov.in/welcome.do వెబ్ సైట్ నుంచి అలాట్ మెంట్ కాపీని పొందవచ్చు. ఈ కాపీతో పాటు విద్యా అర్హత పత్రాలను సంబంధిత కాలేజీలో సమర్పించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. తెలంగాణ దోస్త్ 2025 రెండో విడత కింద మే 30 నుంచి జూన్ 8 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇక మూడో విడత ప్రక్రియ జూన్ 13 నుంచి షురూ అవుతుంది. ఇందుకు జూన్ 19వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవాలి. జూన్ 23న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులు డిగ్రీలో ప్రవేశం కోసం దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. కాలేజీలను ఎంచుకోవాలి. వారి స్కోర్, రిజర్వేషన్ ఆధారంగా%ి%. సీట్లను కేటాయిస్తారు. దోస్త్ రిజిస్ట్రేషన్ల ద్వారా తెలంగాణలోని ఉస్మానియా యూనివర్శిటీ, కాకతీయ యూనివర్సిటీ, పాలమూరు, మహాత్మగాంధీ, తెలంగాణ వర్సిటీ, చాకలి ఐలమ్మ, శాతవాహన వర్సిటీల పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలను కల్పిస్తారు.

# కేరళను తాకిన రుతుపవనాలు

- 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి
- రెండురోజుల్లో ఎపిలోకి ప్రవేశించే అవకాశం



**తిరువనంతపురం, మే24( వెలుతురు):**

నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతుపవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు– ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40–50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# విజయవాడ చంద్రబాబు కాలనీలో విషాదం

- విద్యుత్ షాక్‌తో ముగ్గురు దుర్మరణం



**విజయవాడ మే24( వెలుతురు):**

విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలో శనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. చంద్రబాబు కాలనీలోని ఓ భవనంలో కరెంట్ షాక్ తగిలి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో దంపతులతోపాటు– ఇంటికొచ్చిన బంధువు కూడా ఉన్నారు. స్థానిక వివరాల మేరకు ... నారా చంద్రబాబు నాయుడు కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్ లో దంపతులు నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం 8 గంటల 20 నిముషాలకు భార్య ముత్యాలమ్మకు కరెంటు షాక్ తగిలి కుప్పకూలిపోయింది. ఆ సమయంలో అక్కడే ఉన్న భర్త ఆమెను కాపాడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనూ ప్రమాదానికి గురయ్యాడు. వీరిద్దరిని చూసిన వారి బంధువు వారిని కాపాడే ప్రయత్నం చేయగా అతడికి కరెటంట్ షాక్ కొట్టింది. దీంతో ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతుల్లో ఒకరు ముత్యాలమ్మగా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలను సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

- ఇద్దరు మావోయిస్టుల మృతి



**రాంచీ, మే24( వెలుతురు):**

జార్ఖండ్‌లోని లటేహర్ జిల్లాలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. శనివారం తెల్లవారుజామున భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందినవారు మావోయిస్టు పార్టీ చీలిక వర్గమైన జార్ఖండ్ జన ముక్తి పరిషత్ చీఫ్ పప్పు లోహరా, ప్రభాత్ గంఝూగా గుర్తించారు. పప్పుపై రూ. 10 లక్షలు, ప్రభాత్‌పై రూ. 5 లక్షల చొప్పున రివార్డు ఉన్నదని పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పుల్లో మరో వ్యక్తికి గాయలవ్వగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మరో సైనికుడికి కూడా బుల్లెట్ గాయం అయింది. అతన్ని చికిత్స కోసం రాంచీలోని ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఆపరేషన్ మొత్తం జార్ఖండ్ డిజిపి అనురాగ్ గుప్తా మార్గదర్శకత్వంలో జరిగింది.

# నకిలీ విత్తనాల దందా



**నిజామాబాద్, మే24( వెలుతురు):**

వానాకాలం సాగు మొదలవకముందే రైతులకు నకిలీ విత్తనాల బెడద ఎదురవుతోంది. కొందరు దళారులు అమా యక రైతులనే లక్ష్యంగా చేసుకొని నాసిరకం విత్తనాలను అంటగడుతున్నారు. దళారుల మాటలు నమ్మి, నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతన్న లు మోసపోతున్నారు. నకిలీ విత్తనాల రవాణాను కట్టడి చేయాల్సిన సంబంధిత అధికారులు నామమాత్రపు దాడు లతో కొన్ని కేసులు నమోదు చేసి చేతు లు దులుపేసుకుంటున్నారు. యేటా వానాకాలం సాగుకు ముందు ఏప్రిల్, మే నెలల్లో వీటి విక్రయాలు గుట్టుగా సాగిపోతున్నాయి. నకిలీ విత్తనాల వల్ల అన్నదాతలతో పాటు సేద్యరంగమే తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. సరైన పంట దిగుబడులు రాక ఇబ్బందులు పడుతున్న రైతన్నల పాలిట నకిలీ విత్తనాలు శరాఘాతమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని అమాయక రైతులే లక్ష్యంగా అధిక దిగుబడుల ఆశచూపి నకిలీ విత్తనాలను అంటగడుతున్నారు. రాష్ట్రంలోని సరిహద్దు జిల్లాలైన కామారెడ్డి, సంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్ తదితర జిల్లాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక నుంచి నకిలీ విత్తనాలు వెల్లువె త్తుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా నకిలీ పత్తి విత్తనాల దందా యథేచ్ఛగా సాగుతోంది. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో అమాయక రైతులే లక్ష్యంగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు. ఉమ్మడి జిల్లాకు మూడు వైపులా మహారాష్ట్ర సరిహద్దుగా ఉండటంతో ఆ రాష్ట్రం నుంచి ఎక్కువగా నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయి. నార్నూ ర్, జైనూర్ గాదిగూడ, బేలా, ఇచ్చోడ, లింగాపూర్, సిర్పూర్(యు), తిర్యాణీ, కెరమెరి, వాంకిడి, కౌటాల, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట్, బెజ్జూర్, బైంసా, కడెం తదితర మండలాల్లో జోరుగా నకిలీ పత్తి విత్తనాల దందా కొనసాగుతోంది. జిల్లావ్యాప్తంగా ప లు ప్రాంతాల్లో దాడులు చేసి పెద్దఎత్తున నకి లీ విత్తనాలను స్వాధీనం చేసుకోవటంతో పాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. ఆదిలాబాద్ జిల్లా మావల పీఎస్ పరిధి రామ్‌నగర్ కాలనీలోని ఓ గోదాంలో పెద్దఎత్తున నకిలీ విత్తనాలు నిల్వ ఉంచారన్న సమాచారం అందుకున్న పోలీసులు రూ. 10 లక్షల విలువైన నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని, 8 మందిపై కేసు నమోదు చేశా రు. పెంచికల్‌పేట్ మండల శివారులోని బ్రి డ్జి సమీపంలో రూ. 12 లక్షల విలువైన 4 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నా రు. తాజాగా ఈ నెల 4న చింతలమానేపల్లి మండలంలో రూ. 10.50 లక్షల విలువజేసే 300 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీ నం చేసుకున్నారు. వానాకాలం, యాసంగి సీజన్ల ఆరంభంలో ఇలాంటి ఘటనలు నిత్యకృత్యమవుతున్నాయికామారెడ్డి జిల్లాలో ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్, బిచ్కుంద, గాంధారి, లింగం పేట్, తాడ్వాయి, సదాశివ్‌నగర్, మాచారెడ్డి, భిక్కనూర్, రామారెడ్డి, రాజంపేట, పిట్లం, పెద్ద కొడప్‌గల్, నిజాంసాగర్, మద్నూర్ తదితర మండలాల్లోని రైతులు నకిలీ విత్తనాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. విత్తనా లు అమ్మే వ్యాపారుల దుకాణాలను సీజన్ ప్రారంభంలోనే వ్యవసాయ అధికారులు తనిఖీలు చేయాల్సి ఉండగా, మొక్కుబడిగా తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నా రు. మామూళ్లకు అలవాటుపడిన అధికారులు.. నకిలీ కంపెనీల విత్తనాల విక్రయాలు తమ దృష్టికి వచ్చినా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో నకిలీ విత్తన విక్రేతలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గతేడాది కూడా అనేక నకిలీ విత్తనాల లీలలు జిల్లాలో వెలుగు చూశాయి. అధిక దిగుబడులు వస్తాయన్న ఆశతో, ఎక్కువ ధరలు పెట్టి విత్తనాలు కొనుగోలు చేసి, పం ట వేసిన రైతులకు నిరాశే మిగిలింది. కొన్ని ప్రాంతాల్లో రైతులు మొక్కజొన్న విత్తనాలు వేయగా పంట ఏపుగా పెరిగినా, కంకులు మాత్రం సరిగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వానాకాలం, యాసంగి సీజన్ల ఆరంభాల్లో గ్రామాల్లో ఎన్నికల వాతావరణమే నెలకొంటుంది. మా కంపెనీ విత్తనాలు కొనాలంటే.. మా కంపెనీ విత్తనాలు కొనాలంటూ ఆయా నకిలీ విత్తనాల విక్రేతలు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లోకి వచ్చి తమ విత్తనాలు వేస్తే అధిక దిగు బడు లు వస్తాయంటూ మైకుల్లో ప్రచారం చేస్తున్నారు. గ్రామగ్రామాన రైతులకు అవగా హన సదస్సులు ఏర్పాటు చేయడమే కాకుం డా, వారికి మధ్యాహ్న భోజనమూ ఏర్పాటు చేస్తున్నారు. పెద్ద రైతులకు దావతులు కూడా ఇస్తున్నారు. పుట్టగొడుగుల్లా కంపెనీల పేర్లు చెబుతూ రైతులను గందర గోళానికి గురిచేస్తున్నారు. దీంతో ఏ కంపెనీ విత్తనాలు నాటాలో తెలియక రైతులు గందరగోళానికి గురవుతున్నారు. గతేడాది నసు ర్లాబాద్‌లో ఏకంగా వందమంది రైతులు నకిలీ వరి విత్తనాలు విత్తి మోసపోయారు. సదరు డీలర్‌ను నిలదీయగా, తనకేమీ తెలియదంటూ బుకాయించడంతో లబోదిబో మన్నారు. జిల్లాలో వరి, మొక్కజొన్న, సో యా, పొద్దుతిరుగుడు, పత్తి, కంది, పెసర, మినుము తదితర పంటలు అధికంగా సాగవుతుండగా, ఆయా పంటలకు సంబంధిం చిన నకిలీ విత్తనాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలో రైతుల డిమాండ్‌కు అనుగుణంగా సకాలంలో విత్తనాలు అందకపోవడంతో దీన్ని దళారులు అవకాశంగా మలుచుకుంటున్నారు. ముఖ్యంగా సోయా, పత్తి విత్తనాల బెడద అధికంగా ఉంది. పక్కనే ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి నారాయణఖేడ్, జహీరాబాద్, అందోల్, సంగారెడ్డిలకు పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయి. గత రెండు సీజన్లలో నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై సీడ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. ప్రతీ సీజన్‌లో అధికారులు దాడు లు నిర్వహిస్తున్నప్పటికీ, కొంతమంది డీలర్లు అధిక డబ్బుకు ఆశపడి అమ్మకాలు చేస్తున్నారు. మార్కెట్లో గడ్డి మందును తట్టుకొనే పత్తి (హెర్బిసైడ్ టోలరెంట్) విత్తనాలు అ మ్మితే నేరమని, ప్రభుత్వ అనుమతి లేనందున అలాంటి విత్తనాలు అమ్మినా, రైతులు కొని పొలంలో విత్తినా చట్టరీత్యా నేరమని అధికారులు హెచ్చరిస్తున్నారు. గ్లైఫోసేట్ అనే గడ్డి మందును ఎవరైనా అమ్ముతున్న ట్టు తెలిస్తే సమాచారం ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు. మెదక్ జిల్లాలో 80 శాతం వరి పంట పండించేందుకే ప్రాధాన్యమిస్తారు. 35 వేల ఎకరాల్లో మాత్రమే పత్తి పంట పండిస్తున్నారు. జిల్లాలో టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడు, పెద్దశంకరంపేట మం డలాల్లో పత్తి అధికంగా పండుతుంది. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయని, తనిఖీల ద్వారా కేసులు నమోదు చేసి అరికట్టేందుకు చర్యలు చేపడతామని మెదక్ జిల్లా వ్యవసాయాధికారి వినయ్‌కుమార్ వెల్లడించారు. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరగడంతో కేటుగాళ్లు నకిలీ విత్తనాల దందాను జోరుగా సాగిస్తున్నారు. వివిధ కంపెనీల పేర్లతో నకిలీ విత్తనాలను మార్కెట్‌లోకి తీసుకొస్తూ రైతున్నలు నమ్మిస్తూ, వాటిని విక్రయిస్తున్నారు. నకిలీ విత్తనాలు వేయడంతో పంట పండక రైతులు నట్టేట మునిగిన సందర్భాలు జోగులాంబ గద్వాల జిల్లాలో అనేకం ఉన్నాయి. అధిక లాభాలకు ఆశపడి డీలర్లు గుట్టుచప్పు డు కాకుండా నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తున్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి యథేచ్ఛగా కాలం చెల్లిన, నాసిరకం విత్తనా లు జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. తక్కువ ధర, అధిక దిగుబడి, త్వరగా పంట చేతికొస్తుందని నమ్మిస్తున్నారు. జిల్లాలో పత్తి, మిర్చి తదితర పంటలు ప్రధానంగా సాగవుతుండటంతో ఆయా పంటలకు సంబంధించిన నకి లీ విత్తనాలు జిల్లాలో విచ్చలవిడిగా చలామ ణి అవుతున్నాయి. కొంతమంది వ్యాపారులు ఏజెంట్లను పెట్టుకొని నేరుగా గ్రామా ల్లోకి వెళ్లి విత్తనాలు అమ్ముతున్నారు. సీజన్ ఆరంభంలో విత్తనాల కొరత ఏర్పడుతుండటంతో దీన్నే అదునుగా భావించి దళారులు రంగంలోకి దిగుతున్నారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినా అ మలు కావడం లేదు. తాజాగా జిల్లాలోని మ ల్దకల్ మండల పరిధిలో ఉన్న కుర్తి రావల గ్రామ సమీపంలో అధికారులు 12 క్వింటాళ్లకు పైగా నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించేవారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తాం. ప్రతీ మండల కేంద్రంలో విత్తన, ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఏడీఏలు, నేను కూడా జిల్లాలోని పలు దుకాణాలను విజిట్ చేసి, విత్తనాల నమూనాలు సేకరిస్తున్నాం. విత్తన ఎరువుల వ్యాపారులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలపై అవగాహన కల్పిం చాం. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగో లు చేసినప్పుడు వ్యాపారుల నుంచి తప్పకుండా రసీదు పొందాలి.

# ఝాన్సీరెడ్డికి బిగిస్తున్న ఉచ్చు



**వరంగల్, మే24( వెలుతురు):**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలలో పాలకుర్తి నియోజకవర్గంలో పొందిన విషయం అత్యంత ముఖ్యమైనది. ఎందుకంటే ఈ నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు వరుస విజయాలు సాధించుకుంటూ వస్తున్నారు. పైగా ఇక్కడ గెలిచిన తర్వాత ఆయన మంత్రిగా కూడా పనిచేశారు. అయితే ఎర్రబల్లి దయాకర్ రావు ను ఓడించి యశస్విని రెడ్డి చరిత్ర సృష్టించారు. వాస్తవానికి ఆమె అత్త ఝాన్సీ రెడ్డి పోటీ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆమెకు ఉన్న వీసా, ఇతర ఇబ్బందుల వల్ల పోటీ చేయలేకపోయారు. అప్పటికప్పుడు తన కోడలిని పోటీలోకి దించారు. బలమైన దయాకర్ రావును ఓడించారు. ఓడించడం మాత్రమే కాకుండా.. పాలకుర్తి నియోజకవర్గం లో తన రాజకీయ ప్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే దయాకర్ రావు కంచుకోటల లాగా ఉన్న ప్రాంతాలలో స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేస్తున్నారు. ఇందులో కొన్ని రకాల ఇబ్బందులు ఉన్నప్పటికీ.. ఝాన్సీ రెడ్డి %–% యశస్విని రెడ్డి దూసుకుపోతున్నారు. అయితే ఇప్పుడు ఝాన్సీ రెడ్డికి తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇవ్వడంతో ఒకసారిగా పాలకుర్తిలో, తెలంగాణ రాష్ట్రంలో సంచలనం నెలకొంది. 2017లో ఝాన్సీ రెడ్డి, ఆమె భర్త రాజేందర్రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని తొర్రూరు మండలం గుర్తురు గ్రామంలో 75 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమిని ఝాన్సీ రెడ్డి ఫెమా నిబంధనలను ఉల్లంఘించి కొనుగోలు చేశారని దామోదర్ రెడ్డి అనే వ్యక్తి అప్పట్లో ఆరోపణలు చేశారు. అంతేకాదు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నాడు నిబంధనలకు విరుద్ధంగా ఝాన్సీ రెడ్డికి అప్పటి రెవెన్యూ అధికారులు పాస్బుక్ మంజూరు చేశారని ఆరోపించారు. దానికి సంబంధించిన ఆధారాలను హైకోర్టుకు సమర్పించారు. అతడు సమర్పించిన ఆధారాలతో ఏకీభవించిన తెలంగాణ హైకోర్టు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీసీఎల్‌ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ కు నోటీసులు జారీ చేసింది. అయితే ఈ భూమి విషయంలో విచారణ మొత్తం పూర్తి చేసి.. నివేదిక అందించాలని ఈడి జాయింట్ డైరెక్టర్ కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. 2017లో ఝాన్సీ రెడ్డి యాక్టివ్ పొలిటిషన్ కాదు. అప్పటికి ఆమె రాజకీయాల్లోకి రావాలి అని కూడా అనుకోలేదు. కాకపోతే ఓ ప్రజా ప్రతినిధిని పూర్తిస్థాయిలో నమ్మారని.. అతడి వ్యవహార శైలి నచ్చకపోవడంతో.. నేరుగా ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని.. తనకు నిబంధనలు అడ్డుగా ఉండడంతో కోడల్ని ఎమ్మెల్యేగా పోటీలో ఉంచారని.. నువ్వా నేనా అన్నట్టుగా సాగిన పోటీలో గెలిపించుకున్నారని పాలకుర్తి నియోజకవర్గం లో ఇప్పటికీ ప్రచారం జరుగుతోంది. అయితే ఝాన్సీ రెడ్డి పై అక్కసు తోనే దామోదర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించాడని కాంగ్రెస్ నాయకుల ఆరోపిస్తున్నారు. దామోదర్ రెడ్డి వెనుక ఓ బలమైన నాయకుడు ఉన్నారని విమర్శిస్తున్నారు. ఝాన్సీ రెడ్డి నిబంధనలను ఉల్లంఘించలేదని.. అంతా న్యాయబద్ధంగానే భూములు కొనుగోలు చేశారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.. అయితే ఈ భూ వ్యవహారం ఎటు దారితీస్తుందో చూడాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# అయోధ్యలో వేగంగా రామమందిర పనులు

***సప్త మందిర విభాగం నిర్మాణం పూర్తి***

**లక్నో, మే24( వెలుతురు):**

అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయ నిర్మాణ పనులు ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఆలయ నిర్మాణం పనులకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఈరోజు పంచుకున్నారు. రామ దర్బారలో ప్రతిష్టించాల్సిన దైవిక విగ్రహాలు ఈ రోజు ఎప్పుడైనా ఆలయ ప్రాంగణానికి చేరుకోవచ్చని చెప్పారు. ఈ విగ్రహాలను మొదటి అంతస్తులో ప్రతిష్టిస్తారు. రామ దర్బార్ లో శ్రీరాముడు, సీత దేవి, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలు కొలువు దీరనున్నారు. ప్రాణ ప్రతిష్ఠకి సంబంధించిన మతపరమైన ఆచారాలు జూన్ 3 నుంచి ప్రారంభమై జూన్ 5న ముగుస్తాయి. ఈ ప్రత్యేక సందర్భానికి ముందు.. ప్రధాన ఆలయ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయి. ప్రాకారము, శేషావతార ఆలయం వంటి మిగిలిన నిర్మాణం పనులు సెప్టెంబర్ , అక్టోబర్ మధ్య పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు. సప్త మందిర విభాగం నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. అక్కడ ఋషులు, సాధువుల విగ్రహాలను ప్రతిష్టించారు. అంతేకాదు ఈ ఆలయం మధ్యలో ఉన్న పుష్కరణి నిర్మాణం కూడా పూర్తయింది. నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ప్రకారం.. 2020 లో నిర్ణయించిన నిర్మాణ ప్రణాళికలోని అన్ని పనులు 2025 ఏడాది చిరకి పూర్తవుతాయి. ఆలయానికి సంబంధించిన గేట్ల గురించి మాట్లాడుకుంటే.. నాలుగు ప్రధాన గేట్లు నిర్మిస్తున్నారు. వీటిలో ఉత్తర ద్వారం మే నాటికి సిద్ధంగా ఉండాల్సి ఉంది.. అయితే నిర్మాణంలో తలెత్తిన కొన్ని సాంకేతిక అడ్డంకుల కారణంగా.. ఈగేటు ఇప్పుడు జూన్ 30 నాటికి



పూర్తవుతుంది. దీని తరువాత గేట్ నంబర్ 11 నిర్మాణం ఆగస్టు చివరి నాటికి పూర్తవుతుంది. గేట్ నంబర్ 3 నిర్మాణం పని ప్రారంభమవుతుంది. దీనితో పాటు ఆడిటోరియం, అతిథి గృహం, ఇతర సౌకర్యాల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. రామమందిర నిర్మాణం షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది, త్వరలో ఈ దివ్య నివాసం పూర్తవుతుందని చెప్పారు నృపేంద్ర మిశ్రా.

https://epaper.velthuru.com

# వెలుతురు




# జూన్ 1 నుంచి థియేటర్ల బంద్ లేదు

## కావాలనేకొందరు తప్పుడు ప్రచారం

జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లోసినిమా థియేటర్ల బంద్ ఏమీ లేదని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. థియేటర్లకు కూడా పర్సంటేజీ విధానం అమలు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం సమావేశానికి సంబంధించిన వివరాలను ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ వెల్లడించారు. థియేటర్ల బంద్ అనేది తప్పుగా చిత్రీకరించారు. చర్చలు జరగకపోతే, జూన్ 1వ తేదీ నుంచి అలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నది మాత్రమే నిజం. కానీ, అందరూ థియేటర్లు మూసి వేస్తారన్న సమాచారాన్నే ప్రచారం చేశారు. ప్రస్తుతం అలాంటిదేమీ లేదు. కేవలం ఒక్క సినిమాను దృష్టిలో పెట్టుకుని థియేటర్‌లను బంద్ చేస్తున్నామనడం సరికాదు. కొన్ని వార్తలు బిజినెస్‌ను దెబ్బతీస్తాయి. చిత్ర పరిశ్రమలో వంద సమస్యలు ఉన్నాయి. అన్నీ ఒకదానితో ఒకటి కనెక్ట్ అయి ఉన్నాయి. వాటిని ఒక్కొక్కటీ పరిష్కరించుకుంటూ రావాలి. థియేటర్ల పర్సంటేజీ విషయమై కొన్నేళ్లుగా ఎలాంటి చర్చ జరగలేదు. ప్రస్తుతం జరుగుతోంది. తర్వాత రోడ్ మ్యాప్ ఏంటనేది నిర్ణయిస్తాం. మూడు సెక్టార్ల నుంచి కమిటీ- వేస్తున్నాం. నిర్ణీత సమయంలోగా సమస్యలు పరిష్కరించుకుంటాం. ఈనెల 30న జరిగే సమావేశంలో కమిటీ ఎవరనేది నిర్ణయిస్తాం అని వివరించారు. అయితే థియేటర్ల బంద్ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్, దాని ప్రతినిధుల నుంచి వచ్చే సమాచారమే అధీకృతం. దానికి మేము సమాధానాలు చెబుతాం. ఫిల్మ్ ఛాంబర్‌లో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా రాయడం సరికాదన్నారు. . ఏపీ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి ఇండస్ట్రీలోని సమస్యలను వివరిస్తామని ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ అన్నారు.




# సినిమాహాళ్ల బంద్ నిర్ణయం తప్ప

### పవన్ సినిమాకు ముందే ఎందుకీ దురాలోచన

### మండిపడ్డ మంత్రి కందుల దుర్గేష్



జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయంపై విచారణ చేపట్టాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రికందుల దుర్గేష్ ఆదేశిచారు. అసలు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సినిమా రిలీజ్ సమయంలోనే ఇలాంటి నిర్ణయం ఎందుకు అని ప్రశ్నించారు. . హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఎందుకు నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమే విచారణ అన్నారు.. ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేసినట్లు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయకుండా ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమేనని అని.. సినిమా ఇండస్ట్రీకి సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సినిమా రంగానికి సంబంధించిన ఏ సమస్యనైనా సానుకూలంగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించకుండా జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని హితవుచెప్పారు.. సినిమా రంగానికి సంబంధించి ఒక కొత్త పాలసీను కూడా తీసుకురాబోతున్నాం అని వెల్లడించారు.. సినీ పరిశ్రమనికి ప్రభుత్వం తరపునుంచి పూర్తి సహకారం ఉంది... పర్సంటేజ్ పెంచాలని ఎగ్జిక్యూటర్స్ అడుగుతున్నారనేది తెలిసిందన్నారు. ఏపీ, తెలంగాణలో థియేటర్స్ అన్ని లీజుకు తీసుకొని నడుపుతున్నారు... హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు ఈ వాతావరణం ఎందుకు వచ్చిందని చాలామంది అడుగుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.. ఎంక్వయిరీ మొదలైంది. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ప్రొడ్యూసర్స్.. సంపూర్ణంగా వారికీ ఉపయోగపడే వాతావరణాన్ని ఇవ్వడానికి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సముఖంగా ఉన్నారు.. సినిమా రేట్ల విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎన్టీవీకి వెల్లడించారు.

# విజయ్ రౌడీ జనార్ధన్‌లో కీర్తి సురేశ్



'మహానటి' చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకున్న కీర్తి సడెన్‌గా, తన పాత్రల ఎంపిక విషయంలో రూట్ మార్చింది. తన 'వెర్షన్ 2.0' ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్టు- తెలుస్తోంది. ఈ మార్పుకు నిదర్శనం విజయ్ దేవరకొండతో ఆమె నటించబోయే సినిమా 'రౌడీ జనార్దన్' అని చెప్పాలి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న ఈ 'రౌడీ జనార్దన్' చిత్రంలో కీర్తి సురేష్ రొమాంటిక్ పాత్రలో కనిపించబోతుంది. అంతే కాదు ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో లిప్ లాక్ సన్నివేశాలు కూడా ఉండవచ్చని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కీర్తి సురేష్ ఏ హీరోతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించలేదు.

'సర్కారు వారి పాట' చిత్రంలో మహేష్ బాబుతో రొమాంటిక్ సన్నివేశాలు ఉన్నప్పటికీ లిప్ లాక్ మాత్రం లేదు. మరి, 'రౌడీ జనార్దన్' లో మాత్రం ఇది నిజం కావచ్చని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ప్రజంట్ కీర్తి ఐడియాలజీ మొత్తం చేంజ్ అయ్యింది.. తన కెరీర్‌లో ప్రయోగాలు చేయడానికి వెనుకాడటం లేదు. నెట్‌ఫ్లిక్స్ కోసం 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో బోల్డ్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది. పాత పద్ధతిలో వెళితే పని అవ్వదని గ్రహించిన ఈ అమ్మడు రూట్ మార్చినట్లు- తెలుస్తుంది.



## ప్రశాంత్ వర్మను ఆడేసుకుంటున్న నెటిజన్లు



డైరెక్టర్ ప్రశాంత్ వర్మ 'హను మాన్' సినిమాతో సంచలనం సృష్టించాడు. దీంతో వర్మ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. టాలీవుడ్ లో మాత్రమే కాదు.. బాలీవుడ్ కూడా అతని టాలెంట్ గుర్తించింది. అయితే తన డైరెక్షన్‌లో ఎనౌన్స్ చేసిన అధీర, జై హనుమాన్ ఎంత వరకు వచ్చాయో అప్డేట్ లేదు. కథ అందించిన 'మహాకాళి' కి హీరోయిన్ ఫిక్స్ కాలేదు. ప్రభాస్‌తో మూవీ అంటూ వార్తలొచ్చాయి.. ఉందో లేదో కూడా తెలియదు. మరీ హనుమాన్ డైరెక్టర్ ఏం చేస్తున్నట్లు-..? జై హనుమాన్, అధీరా ఈ రెండు సినిమాలకు కనీసం హీరో ఎవరో ఆడియన్స్‌కు తెలుసు. కానీ ఈ లేడీ ఓరియెం-టె-డ్ ప్రాజెక్ట్ 'మహాకాళి' లో ఫిమేల్ లీడ్ ఎవరో తెలియదు. ఇక హనుమాన్ జయంతి రోజున, జై హనుమాన్ మూవీ అప్డేట్ ఇస్తాడేమో, అనుకుని చూస్తున్న ఆడియన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చాడు ప్రశాంత్. మూవీలకు కామ పెట్టి పీవీసీయు అనే క్లాతింగ్ వెబ్ సైట్ స్టార్ట్ చేశారు. ఇక ఈ ఎనౌన్స్ మెంట్ చూసిన మూవీ లవర్స్‌కు కోపం కట్టలు తెంచుకుంది .దీంతో నెటిజన్లు మండిపడుతున్నారు.

# ప్రభాస్.. సో కూల్ మ్యాన్

## మాళవిక ఆసక్తికర వ్యాఖ్యలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి మాళవిక షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె చేసిన కామెంట్లు- ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీరిద్దరూ కలిసి ది రాజాసాబ్ మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ గురించి బయట విని నిజంగా అతను చాలా సైలెంట్ గా ఉంటాడేమో.. ఎలా మాట్లాడాలి అనుకుంటూఉన్నాను. కానీ నా అంచనాలు పూర్తిగా ఫెయిల్ అయింది. ఎందుకంటే ప్రభాస్ చాలా సింపుల్ గా అందరికీ సరదాగా ఉంటారు. అంత పెద్ద స్టార్ అయినా సరే ఎలాంటి ఫ్రాడ్ ఉండదు. అందరితో కలిసి సరదాగా మాట్లాడుతూ కనిపిస్తారు. ఆయన సెట్ లో ఉన్నంత సేపు సందడిగా ఉంటుంది. అస్సలు బోర్ కొట్టదు. జోక్స్ వేసి నవ్విస్తారు. ఎలాంటి వారిని అయినా ఒకే విధంగా పలకరిస్తారు' అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. త్వరలోనే రాజాసాబ్ టీజర్ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటూ తెలిపింది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఫస్ట్ -టైమ్ ఇందులో ప్రభాస్ హర్రర్ సినిమాలో కనిపిస్తున్నారు. రీసెంట్ గానే డబ్బింగ్ వర్క్ స్టార్ట్ అయింది. త్వరలోనే టీ-జర్ వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే హాలిడే ట్రిప్ నుంచి ప్రభాస్ ఇంటికి వచ్చిన సంగతి తెలిసిందే. వచ్చిన వెంటనే రాజాసాబ్ పనుల్లో బిజీగా గడుపుతున్నాడు.



## గేమ్‌ఛేంజర్ ఏడున్నర గంటల నిడివి

### చిత్ర ఎడిటర్ షమీర్ కీలక వ్యాఖ్యలు

రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వం వహించిన చిత్రం 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని ఉద్దేశించి చిత్ర ఎడిటర్ షమీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా నిడివి ఏడున్నర గంటలన్నారు. శంకర్‌తో వర్క్ చేయడం తనకు మంచి అనుభూతిని అందించలేదన్నారు. గేమ్‌ఛేంజర్'కు ఎడిటర్‌గా నేను కొంతకాలం వర్క్ చేశా. నేను వర్క్ చేసినప్పుడు ఆ సినిమా నిడివి సుమారు ఏడున్నర గంటలు. దానిని నేను మూడు గంటలకు ట్రిమ్ చేశా. మూడేళ్ల తర్వాత నాకు వేరే కమిట్‌మెంట్స్ ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి పక్కకు జరగాల్సి వచ్చింది. దురదృష్టవశాత్తూ ఇది నాకు సరైన అనుభూతిని అందించలేదని షమీర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'గేమ్ ఛేంజర్' నిడివి గురించి ఎడిటర్ చెప్పిన మాటలు తమని షాక్‌కు గురిచేస్తున్నాయని నెటిజన్లు అంటున్నారు. నేను అనుకున్న దానిప్రకారం ఈ సినిమా నిడివి 5 గంటల వరకు ఉండాలి. సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సివచ్చింది. దీంతో కథ అనుకున్నవిధంగా రాలేదని శంకర్ అన్నారు.





## సందీప్ స్కెచ్ మాములుగా లేదు.. స్పిరిట్ కోసం యానిమల్ హీరోయిన్‌ని పట్టుకొచ్చాడుగా..!




డార్లింగ్ ప్రభాస్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు. దాదాపు అరడజను సినిమాలు ఆయన ఖాతాలో ఉన్నాయి. అయితే వీటన్నింటిలో కూడా అందరిలో ఆసక్తి పెంచుతున్న చిత్రం స్పిరిట్. ఇంకా షూటింగ్ కూడా స్టార్ట్ కాలేదు కానీ.. స్పిరిట్ గురించి ఓ రేంజ్‌లో చర్చలు జరుగుతున్నాయి. గతేడాది రిలీజైన కల్కి అరివీర భయంకర హిట్టు కొట్టడంతో.. ప్రభాస్ తర్వాత సినిమాలపై ఓ రేంజ్‌లో చర్చ నడుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ మారుతితో రాజా సాబ్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలు ఫినిష్ అయ్యాక సందీప్ రెడ్డితో 'స్పిరిట్' చిత్రం చేయనున్నారు. ఈ మూవీ పూర్తి అయ్యాక నాగ్ అశ్విన్ తో కల్కి - 2 , ప్రశాంత్ నీల్‌తో సలార్ 2.. అలానే యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మతో ఒక సినిమా చేయనున్నట్టు సమాచారం స్పిరిట్ చిత్రాన్ని సందీప్ ఏ జానర్‌లో తెరకెక్కిస్తాడా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఇందులో హీరోయిన్‌గా దీపిక పదుకొణేని ఎంపిక చేసినట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే దీపికా కండీషన్స్ తట్టుకోలేక ఆమె స్థానంలో యానిమల్ హీరోయిన్‌ని ఎంపిక చేశాడు సందీప్. భారీ యాక్షన్ ఎంటర్టైనర్?లో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ హీరోయిన్?గా నటించనున్నట్లు సందీప్ శనివారం సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. దీంతో డార్లింగ్ ఫ్యాన్స్?కు హీరోయిన్ విషయంలో క్లారిటీ వచ్చేసింది. అయితే స్పిరిట్ సినిమాకు సంబంధించి అఫీషియల్?గా ఒక అనౌన్స్మెంట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. స్పిరిట్ అనేది ఇప్పుడు మనకు సింపుల్ వర్డ్‌లా అనిపిస్తుంది కానీ.. ఒక్క సారి సినిమా స్టార్ట్ అయ్యాక టైటిల్‌కు జస్టిఫికేషన్ అనిపిస్తుందని సందీప్ రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడం చూశాం. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా సందీప్ స్టార్ట్ చేసినట్లు తెలుస్తుంది.ఈ సినిమాని దాదాపు 9 భాషల్లో తీర్చిదిద్దనున్నట్లు తెలుస్తుంది. తాజాగా చిత్రంలో కథానాయిక త్రిప్తి డిమ్రీ అని అనౌన్స్ చేస్తూ ఆమె పేరును తెలుగుతో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, చైనీస్, జపనీస్, కొరియన్ రాశారు. అంటే ఈ సినిమాని ఆ భాషలన్నింటిలో విడుదల చేయనున్నారు.ఈ సినిమాతో ప్రభాస్ రేంజ్ ఎక్కడికో వెళ్లడం ఖాయం.

# బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ కన్నుమూత

## సంతాపం తెలిపిన జూనియర్ ఎన్టీఆర్ తదితరులు

బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ (54) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన ముంబయిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శు క్రవారం రాత్రి మృతి చెందారని కుటుంబసభ్యులు, సన్నిహితులు ఈ విషయాన్ని తెలియజేశారు. ముకుల్ దేవ్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందంటూ సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ముకుల్ దేవ్‌తో ఉన్న అనుబంధాన్ని టాలీవుడ్ హీరో ఎన్టీఆర్ గుర్తుచేసుకున్నారు. ముకుల్ మరణించడం బాధాకరం.'అదుర్స్'లో ఆయనతోపాటు- వర్క్ చేసినప్పుడు ఆయన నిబద్ధత తెలిసింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా అని ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. ముకుల్‌ను గుర్తుచేసుకుంటూ బాలీవుడ్ ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. ఆయన ఇక లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నట్లు- మనోజ్ బాజ్‌పాయ్ విచారం వ్యక్తం చేశారు. గొప్ప కళాకారుడని.. కాలం ఆయన్ని త్వరగా తీసుకెళ్లిపోయిందన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ముకుల్ ఆత్మకు శాంతి చేకూరాలని సోనూసూద్ పోస్ట్ పెట్టారు. 'సింహాద్రి', 'సీతయ్య', 'మాస్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నటుడు రాహుల్ దేవ్ సోదరుడే ముకుల్. సీరియల్ నటుడిగా కెరీర్‌ను



మొదలుపెట్టిన ముకుల్ పలు హిందీ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. 'దస్తక్'తో నటుడిగా వెండితెరకు పరిచమైన ఆయన బాలీవుడ్‌లోనే కాకుండా తెలుగు, పంజాబీ, కన్నడ చిత్రాల్లోనూ నటించారు. రవితేజ హీరోగా నటించిన 'కృష్ణ'తో విలన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ సినిమా తర్వాత 'కేడి', 'అదుర్స్', 'సిద్ధం', 'మనీ మనీ మోర్ మనీ', 'నిప్పు', 'భాయ్' చిత్రాల్లో నటించారు. 2022లో విడుదలైన 'అంత్ ది ఎండ్' తర్వాత ఆయన సినిమాల్లో కనిపించలేదు.

# వెలుతురు

రాష్ట్రీయం । జాతీయం

https://epaper.velthuru.com

ఆదివారం 25 మే 2025


## చిత్తవుతున్న ధాన్యం రైతులు

● దిక్కులేక దళారులను ఆశ్రయిస్తున్న రైతన్న



**ఆదిలాబాద్,మే24( వెలుతురు):**

ఎన్నిచర్యలు తీసుకున్నా,అధికారులు పర్యవేక్షిస్తున్నా రైతుకు దళారుల బెడద తప్పడం లేదు. గత్యంతరం లేని రైతులు మధ్య దళారులకే విక్రయిస్తున్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఏటా సమస్యలు ఎదుర్కొంటున్నా వారిని పట్టించుకోవడం లేదు. అకాల వర్షాలతో పంట దెబ్బతిని దిగుబడి తగ్గిందని ఓ వైపు ఆందోళన చెందుతుంటే మరోవైపు పంట కొనుగోళ్లు లేక కలవరపడుతున్నాడు. నిబంధనల పేరిట ప్రభుత్వరంగ సంస్థలు ఇబ్బంది పెడుతుంటే.. దళారులు ధర తగ్గించి పంట కొనుగోలు చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో జిల్లాల్లో దళారులది ఆడిందే ఆటగా మారింది. మొదట్లో పంట బాగానే ఉన్నా అకాల వర్షాల వల్ల పంట కొంత దెబ్బతింది. కొనుగోలులో అవకతవకలు జరుగకుండా ఉండాలనే ఆలోచనతో రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను కూడా జారీ చేశారు. మధ్య దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకోకుండా ఉండాలనే ఆలోచనతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయినా తేమశాతం పేరుతో తరుగు తీస్తున్నారు. అయితే అధికారులు నిబంధనలు పెట్టడంతో ఇప్పుడు పల్లెల్లోకి దళారులు వచ్చి నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇందులో కూడా కొందరు తూకంలో మోసానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పల్లెల్లో ఇలా ఏ గ్రామానికి వెళ్లినా మధ్య దళారులు ఇలా రైతుల ఇంటికి వెళ్లి తక్కువ ధరకే నేరుగాకొనుగోలు చేస్తున్నారు. ఇదంతా జరుగుతున్నా వ్యవసాయాధికారులుగానీ, మార్కెటింగ్ అధికారులుగానీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

## పెరిగిన ధాన్యం దిగుబడులు

● మద్దతు ధరలకు కొనుగోళ్లు



**భద్రాద్రి కొత్తగూడెం,మే24( వెలుతురు):**

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం దిగుబడి కూడా ఎక్కువగా పెరిగిందని అధికారులు అంటున్నారు. దీనికి తోడు ధాన్యం మద్దతు ధర కూడా పెరిగినందున రైతులు ఎక్కువ శాతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయాలు జరిపే అవకాశాలు ఉన్నాయి. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు అన్ని సౌర్యాలు కల్పించారు. ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో సొమ్ములను జమ చేశారు. రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతుధర ఇచ్చిన కొను గోలు చేస్తోంది. అంచనాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జీసీసీ,ఐకేపీ, కోపరేటివ్ సొసైటీల ద్వారా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అందుబాటులోకి గన్నీ బ్యాగ్‌లను కూడా ఉంచారు. రైతులు విక్రయానికి తీసుకు వచ్చిన ధాన్యానికి వెంటనే పేమెంట్లు చేసేవిధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అన్నారు. రెండు లక్షల 30 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణ యించారు. ఇంకా కొన్ని ప్రాంతాల నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ప్రాజెక్టుల కింద వరి కోతలు జరగనందున చాలా ధాన్యం పొలాల్లోనే ఉండిపోయింది.

## పంట మార్పిడితోనే మెరుగైన ఫలితాలు

● భూసారం నిలుస్తుందన్న అధికారులు



**విజయనగరం,మే24( వెలుతురు):**

రైతులు పంట మార్పిడి చేసుకోవడం ద్వారా భూసారాన్ని కాపాడు కోవడంతో పాటు, పంటల దిగుబడి పెంచుకోవచ్చని వ్యవసాయాధికారులు తెలిపారు. ఏటా ఒకే పంట వెయ్యడం వలన దిగుబడులు ఆశించిన స్థాయిలో రావడం లేదని తెలిపారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులు పంట మార్పిడే కాకుండా కనీసం రకాలను మార్చడం లేదన్నారు. చెరకులో నూతన రకాలు ఉన్నాయని వాటిని సాగు చేసుకోవాలని చెప్పారు. విత్తనం నిమిత్తం ప్రత్యేకంగా తోటలు పెంచుకోవాలని వివరించారు. ఆరునెలల వయసు గల చెరకును విత్తనంగా వాడాలని చెప్పారు. చెరకులో బిందు సేద్యం ద్వారా నీరు, ఎరువులు ఇవ్వాలని చెప్పారు. జిల్లాలో ఏటా పూర్తిస్థాయిలో వర్షాలు పడుతున్నా కురుస్తున్న రోజుల సంఖ్య తగ్గిపోతోందన్నారు. ఒకేసారి ఎక్కువ వర్షం పడుతోందని.. ఇదంతా వృథాగా పోతోందని వివరించచారు. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. బిందు సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రైతులకు 90 శాతం రాయితీ ఇస్తున్నారని చెప్పారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కమలంపై గులాబీ ప్రేమ

**హైదరాబాద్, మే 24, ( వెలుతురు)**

పార్లమెంట్ ఎన్నికల్లో, అంతకు ముందు జరిగిన శాసనసభ ఎన్నికల్లో దారుణమైన పరాభవాన్ని ఎదుర్కొన్న నేపథ్యంలో.. ప్రజలలో కోల్పోయిన పట్టును సాధించడానికి భారత రాష్ట్ర సమితి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే నిరసనలు.. ఆందోళనలు.. ధర్నాలు వంటివి నిర్వహిస్తోంది. ఇక సోషల్ మీడియాలో అయితే చెప్పాల్సిన పనిలేదు. కేవలం భారత రాష్ట్ర సమితి కోసమే వందల కొద్దీ యూట్యూబ్ చానల్స్..వెబ్ సైట్ లు, ట్విట్టర్ హ్యాండిల్స్ పనిచేస్తున్నాయి. ఇవి కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా ఇరుకున పెడుతున్నాయి కూడా. వీటికి గట్టిగా కౌంటర్ ఇవ్వడంలో అధికార కాంగ్రెస్ పార్టీ విఫలమౌతూనే ఉంది. అయితే భస్మాసురా హస్తంలాగా.. ప్రజల్లో వస్తున్న మైలేజ్ ను మరింత పెంచుకోవాల్సింది పోయి భారత రాష్ట్ర సమితి స్వీయ తప్పులు చేస్తోంది. అవి పార్టీ లైన్ ను ప్రజల్లోకి నెగిటివ్ గా తీసుకెళు తున్నాయి.భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసినట్టుగా ఒక లేఖ గురువారం నుంచి తెలుగు మీడియాలో విపరీతంగా స్ప్రెడ్ అవుతుంది. అందులో కెసిఆర్ ను ఉద్దేశించి ఆయన కుమార్తె సంధించిన ప్రశ్నలను తెలుగు మీడియా ప్రముఖంగా ప్రస్తావిస్తోంది. గులాబీ మీడియా ఈ లేఖల విషయాన్ని పక్కన పెట్టినప్పటికీ.. గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియా విభాగం కూడా దీనిని పూర్తిగా విస్మరించినప్పటికీ.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రాసినట్టుగా ఉన్న ఈ లేఖలో అనేక ప్రశ్నలు సరికొత్త చర్చకు దారి తీస్తున్నాయి. గులాబీ సుప్రీంకు ఆయన కుమార్తె సంధించిన ప్రశ్నలలో ప్రముఖమైనది.. ఇటీవలి 25 సంవత్సరాల వేడుకలో బిజెపిపై కెసిఆర్ నోరు మెదపకపోవడం.. ఇప్పుడు మాత్రమే కాదు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ ఇప్పటివరకు కేంద్రంలోని బిజెపిపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. ముఖ్యంగా ఢిల్లీ మద్యం విధానం కేసులో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ అరెస్టు అయిన నాటి నుంచి బిజెపి నేతలను గులాబీ నాయకులు పెద్దగా టార్గెట్ చేసిన దాఖలాలు కనిపించడం లేదు. సోషల్ మీడియాలో కేటీఆర్ ప్రశ్నించడం తప్ప.. పైగా ఆయన ఇటీవల కేంద్ర మంత్రులను కలిశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలోనే కేటీఆర్ కలిసినట్టు ప్రచారం జరిగినప్పటికీ అసలు విషయం వేరే ఉందని జనాలకు అర్థమైంది. ఎప్పుడైతే కేటీఆర్ కేంద్ర మంత్రులను కలిసి వచ్చారో.. ఆ తర్వాతే పరిణామాలు వేగంగా మారిపోయాయి. కవితకు బెయిల్ మంజూరు అయింది. దీంతో ఆమె తీహారు జైలు నుంచి విడుదలైంది.జైలు నుంచి విడుదలైన తర్వాత కవిత తన రాజకీయ ప్రస్తానాన్ని మళ్ళీ మొదలుపెట్టారు. తెలంగాణ జాగృతిని బలోపేతం తీసుకోవడంపై దృష్టి సారించారు. అయితే ఇదే సమయంలో ఆమె సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని అనడం సంచలనం సృష్టించింది. ఒకరకంగా ఇది కెసిఆర్ పరిపాలనను ప్రశ్నించినట్టే. సాధారణంగానే ప్రశ్నను కెసిఆర్ తట్టుకోలేరు. అలాంటిది సొంత బిడ్డ ఇలా ప్రశ్నిస్తే ఆయన మాత్రం ఎలా ఊరుకుంటారు.. అందువల్లే ఆమెను దూరం పెట్టారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు బిజెపి పై ఎందుకు 25 ఏళ్ల వేడుక సభలో మాట్లాడలేదని కవిత నేరుగా ప్రశ్నించారు.. అంటే ఈ ప్రశ్న ద్వారా బిజెపితో కేసీఆర్ ములాఖాత్ అయ్యారా? అనే సంకేతాలను కవిత జనాలకు ఇచ్చినట్టు అయిందని ప్రచారం జరుగుతున్నది. అంతేకాదు బిజెపితో కలిసిపోతారనే ప్రచారాన్ని ఎందుకు ఖండించలేదని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ గులాబీ సుప్రీం ను ప్రశ్నించారు. అయితే ఆ సభలో ఆపరేషన్ కగార్ పై మాత్రమే మాట్లాడిన కేసీఆర్.. కేంద్రంపై ఎటువంటి విమర్శలు చేయకపోవడం నిజంగానే గమనార్హం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ సంధించిన ప్రశ్నల మాదిరిగానే గులాబీ సుప్రీం వ్యవహార శైలి ఉండడం.. గులాబీ పార్టీ నేతలను ఇబ్బందికి గురిచేస్తోంది. మరోవైపు కాంగ్రెస్ నాయకులు కూడా కమలంంగులాబీ కలిసిపోయాయని ప్రచారం చేస్తుండడం విశేషం.. కెసిఆర్ కుమార్తెనే ఇలాంటి ప్రశ్న వేయడంతో ఒక రకంగా కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చినట్టయింది.. కొంతమంది గులాబీ నాయకులు కవిత రాసిన లేఖలు ఫేక్ అని.. రేవంత్ రెడ్డి సృష్టి అని చెబుతున్నప్పటికీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. మరి ఈ డ్యామేజ్ ని గులాబీ నేతలు ఎలా కవర్ చేస్తారో చూడాలి.







# గులాబీలో కోవర్టుల కలకలం



**హైదరాబాద్, మే 24, ( వెలుతురు)**


పార్టీలో కోవర్టులు ఉన్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని వాటి వల్లే పార్టీకి నష్టమంటూ కుండబద్ధలు కొట్టారు. తనపై కుట్ర చేశారని.. అందులో భాగంగానే లేఖను లీక్ చేశారని ఆరోపించారు. అయితే కవిత ఎవర్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనేది హాట్ టాపిక్ గా మారింది."ఎల్కతుర్తి సభ తర్వాత రెండు వారాల క్రితం పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాశా. అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావడం లేదు. కేసీఆర్ కుమార్తైనైన నేను రాసిన లేఖ లీక్ అయింది. దీన్ని బట్టి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నా పరిస్థితే ఇలా ఉంటే మిగిలిన వారి పరిస్థితేంటి? నా లేఖ లీక్ వెనుక ఎవరో ఉండి ఉండొచ్చు" ఇవి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన తాజా వ్యాఖ్యలు ! లేఖ రాసింది నిజమేనని స్పష్టం చేసిన ఆమె . పార్టీలో కోవర్టులు ఉన్నారని కేసీఆర్ చుట్టు దెయ్యాలున్నాయని ఆరోపించారు. అయితే కవిత చేసిన ఈ వ్యాఖ్యలు పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావటం లేదని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. లేఖ లీక్ వెనక కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కవిత చేసిన ఈ ఆరోపణలతో అనేక అంశాలు తెరపైకి వస్తున్నాయి. అసలు కవిత లేఖను నేరుగా కేసీఆర్ కు ఇచ్చారా ? లేక ఎవరితోనైనా పంపారా..? అన్న ప్రశ్న ప్రధానంగా తెరపైకి వస్తోంది. అంతేకాదు రాసిన లేఖ కేసీఆర్ కు చేరినప్పటికీ బయటికి లీక్ చేసిందెవరు ? చేయాల్సిన అవసరం ఏం వచ్చిందన్న చర్చ జరగుతోంది.పార్టీ అధినేతకు సొంత కుమార్తె కవిత అంతర్గతగా రాసిన లేఖ బయటికి రావటమంటే చిన్న విషయం కాదు. ఇదే అనుమానాన్ని కూడా కవిత కూడా వ్యక్తం చేశారు. తనకే ఇలాంటి పరిస్థితి ఉంటే మిగిలిన వారి పరిస్థితేంటి అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయని ముందుగానే చెప్పానని అందులో భాగంగానే ఇదంతా జరిగిందని కూడా వ్యాఖ్యానించారు. లేఖ బహిర్గతం కావడంపై పార్టీలో ఉన్న అందరం ఆలోచించుకోవాల్సిన విషయమంటూ హితవు పలికారు.సొంత పార్టీలోని నేతలే కుట్రలు చేస్తున్నారని కవిత ఆరోపించటం సంచలనంగా మారింది. అంతే కాదు కేసీఆర్ చుట్టు కొన్ని దెయ్యాలున్నాయని అన్నారు. ఈ కామెంట్స్ పార్టీలో ప్రకంపనలు సృషిస్టున్నాయి. అధికారం కోల్పోయిన తర్వాత కేసీఆర్ ఫామ్ హౌస్ కేంద్రంగానే రాజకీయాలు చేస్తున్నారు. సందర్భాన్ని బట్టి తెలంగాణ భవన్ లేదా నందినగర్ లోని తన నివాసానికి వస్తున్నారు. పైగా కేసీఆర్ చుట్టూ అతికొద్ది మంది నేతలే ఉంటారు. వీరిలో పార్టీలోని నేతలతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. వీరిలో ఎవర్ని ఉద్దేశించి కవిత వ్యాఖ్యలు చేశారనేది అతిపెద్ద ప్రశ్నగా మారింది.తాజా పరిణామాల నేపథ్యంలో కవితపై నిజంగానే సొంత పార్టీ నేతలు కుట్ర చేశారా ? అన్న చర్చ గట్టిగా జరుగుతోంది. కవిత ఆరోపిస్తున్నట్లు కేసీఆర్ చుట్టు ఉన్న దెయ్యలెవరు..? లేఖను బయటపెట్టిన కోవర్టులెవరు..? కవితను టార్గెట్ చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. కవిత వ్యాఖ్యల నేపథ్యంలో గులాబీ బాస్ కేసీఆర్ రియాక్షన్ ఎలా ఉండబోతుందనేది కూడా ఉత్కంఠను రేపుతోంది ! కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ కవిత తీరు కూడా చర్చనీయాంశంగానే ఉంది. బీసీ అజెండాతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకెళ్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండా కాకుండా . కవిత కేంద్రంగానే ఇదంతా నడుస్తోంది. జిల్లా పర్యటనలు చేస్తూ తమ మార్క్ ను చూపించే ప్రయత్నం చేస్తున్నారు. సామాజిక తెలంగాణ సాధించుకోలేపకపోయామంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్రస్థాయిలో చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే.కొద్దిరోజుల కిందట మీడియాతో మాట్లాడిన కవిత తనపై కుట్రలు చేస్తున్నారంటూ కూడా మాట్లాడారు. వాళ్లెవరో తనకు తెలుసని టైమ్ వచ్చినప్పుడు బయటపెడతానంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించాల్సిన బాధ్యత పార్టీపై కూడా ఉందంటూ ఆవేదనను వ్యక్తపరిచేలా మాట్లాడారు. అయితే కవిత . పార్టీలోని ఒక్కరిద్దరూ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని పార్టీ అధినేత కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లారని తెలుస్తోంది..!ఎమ్మెల్సీ కవిత తీరు చూస్తుంటే పార్టీలోని పరిస్థితులపై ఆమె తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ఆమె చేస్తున్న వ్యాఖ్యలతో పాటు తాజాగా లేఖ లీక్ వంటి అంశాలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయని చెప్పొచ్చు. పార్టీ నుంచి తనని సైడ్ చేస్తున్నారనే భావన ఆమెలో బలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పార్టీలో తన ప్రియారిటీని తగ్గించే పరిణామాలు కనిపిస్తున్నాయనే భావనలో కూడా కవిత ఉన్నట్లు తెలుస్తోంది ! ఏది ఎలా ఉన్నా తమ నాయకుడు కేసీఆరే అని ఆయన నాయకత్వమే తెలంగాణకు మేలు జరుగుతుందనే విషయం స్పష్టం చేయటంతో ఆమెకు మరో ఆలోచన లేదనే విషయం కూడా చెప్పకనే చెప్పేసింది !

## ట్రంప్.. మరో షాక్...

***788 మంది భారతీయ విద్యార్థుల పరిస్థితేలంటి?***

**న్యూఢిల్లీ, మే 24, ( వెలుతురు)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ యూనివర్సిటీ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఆగే సంకేతాలు కనిపించడం లేదు. ఇంతలో, ట్రంప్ ప్రభుత్వం ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విదేశీ విద్యార్థులు ప్రస్తుతానికి హార్వర్డ్‌లో ప్రవేశం పొందలేరు. విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని నిలిపివేసిస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీంతో భారతదేశం తోపాటు ప్రపంచంలోని ఇతర దేశాల విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తోంది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్, ఈ మేరకు హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి లేఖను పంపారని న్యూయార్క్ టైమ్స్ ఈ వార్తను అందించింది. "హార్వర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి, విద్యా మార్పిడి ప్రవేశ కార్యక్రమం గుర్తింపు రద్దు చేస్తున్నట్లు తెలియజేయడానికి లేఖ వ్రాస్తున్నాను, ఇది వెంటనే అమలులోకి వస్తుంది" అని నోయెమ్ లేఖలో రాశారు.హార్వర్డ్ అధికారిక రికార్డుల ప్రకారం, ప్రతి సంవత్సరం 500 నుండి 800 మంది భారతీయ విద్యార్థులు ఇక్కడ ప్రవేశం పొందుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుండి దాదాపు 6,800 మంది విద్యార్థులు ఇక్కడికి వస్తారు. ఈ సంవత్సరం 788 మంది భారతీయ విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇప్పుడు అలాంటి పరిస్థితిలో, ఈ విద్యార్థుల సమస్యలు పెరగబోతున్నాయి. విదేశీ విద్యార్థులు వేరే సంస్థలో అడ్మిషన్ తీసుకోవాలని లేదా అమెరికాలో వారి చట్టపరమైన హోదాను కోల్పోవాలని కోరారు. అందువల్ల, భారతీయ విద్యార్థులు మరొక సంస్థలో ప్రవేశం పొందే అవకాశం ఉంటుంది. వారు అలా చేయకపోతే, వారు అమెరికా వదిలి వెళ్ళవలసి రావచ్చు.హార్వర్డ్‌లో ప్రస్తుత సెమిస్టర్ పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రం ఒక ఉపశమన వార్త. వారు తమ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలుగుతారు. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం కార్యదర్శి క్రిస్టి నోయెమ్ తన లేఖలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం చేసిన మార్పు 2025-26 విద్యా సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఆయన రాశారు.డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ మధ్య వివాదం నెలకొంది. ట్రంప్ పరిపాలన తన సొంత కోరికల ప్రకారం విశ్వవిద్యాలయాన్ని నడపాలని కోరుకుంటుంది. కానీ హార్వర్డ్ దీనికి పూర్తిగా సిద్ధంగా లేదు. యూదులపై ద్వేషాన్ని ఆపడంలో హార్వర్డ్ విఫలమైందని ట్రంప్ ఆరోపించారు. యూదు విద్యార్థులు, ప్రొఫెసర్లపై వివక్ష ఉందని ట్రంప్ సర్కార్ ఆరోపించింది. ఇప్పుడు విదేశీ విద్యార్థుల విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విశ్వవిద్యాలయంపై పెరుగుతున్న ఒత్తిడి ఇదే అనిపిస్తుందంటున్నారు నిపుణులు.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com